

పందిల్లలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండలంలోని పందిల్ల గ్రామంలో ఆదివారం విజయలక్ష్మి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. పలు రకాల వైద్య సమస్యలతో వచ్చిన రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందుల పంపిణీ చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ తోడేటి రమేష్ మాట్లాడుతూ విజయలక్ష్మి హాస్పిటల్ లావాపేక్షతో కాకుండా వైద్యవృత్తిని గొప్పగా భావించి పేదలకు వైద్య సదుపాయాలు తక్కువ ఖర్చులో అందించాలనే లక్ష్యంతో ముందుకు వచ్చారన్నారు. పందిళ్ల గ్రామ ప్రజలు పరిసర ప్రాంతాలు వారు తక్కువ ఖర్చుతో వైద్య సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు .ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జయ, ఉప సర్పంచ్ నెల్లి శ్రీనివాస్, వార్డ్ మెంబర్స్, బాలవికాస కోఆర్డినేటర్స్ జ్యోతి, నిర్మల పాల్గొన్నారు.

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

నవతెలంగాణ

1

సోమవారం 14 ఆగస్టు 2023

ముంపు బాధితుల గోస పట్టదా?

- లోకల్, నాన్ లోకలంటున్న అధికారులు
- మల్లన్న సాగర్ బాధితులకు అందని సాయం
- ఓపిక నశించి రోడ్డెక్కిన ముంపు బాధితులు
- గజ్వేల్ ఏసీపీ మదత రమేష్ నచ్చజెప్పడంతో ధర్నా విరమణ







నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

'ముంపు బాధితుల గోస ఎవ్వరికీ పట్టడం లేదు. లోకల్, నాన్ లోకలంటూ అధికారులు ఇబ్బంది పెడుతున్నారు. మల్లన్నసాగర్ బాధితులకు సాయం అందించడం లేదు. ఓపిక నశించి రోడ్డెక్కాల్సి వచ్చింది' అనిమల్లన్న సాగర్ బాధితులు వాపోయారు. పైసలు రాలే.. ప్యాకేజీ ఇయ్యలే.. అంటూ మల్లన్న సాగర్ ముంపు బాధితులు రోడ్డుపై బైఠాయించారు. ఆదివారం సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ రాజీవ్ రహదారి వర్గల్ మండలం సింగయపల్లి చౌరస్తా వద్ద బాధితులు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ఆర్ అండ్ ఆర్ కాలనీలో నివాసం ఉంటున్న ఎర్రవల్లి, సింగారం, పల్లెపహాడ్, వేముల గట్టు, తుర్క బంజారా పల్లి, కిష్టపూర్, లక్ష్మాపూర్, రాంపూర్, వడ్డెర కాలనీ, తిరుమలగిరి, బ్రాహ్మణ బంజరపల్లి గ్రామానికి చెందిన సుమారు 300 మంది బాధితులు రోడ్డెక్కారు. తమకు రావాల్సిన ప్యాకేజీ, డబ్బులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత నాలుగు ఏళ్లుగా నరకాయతన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్, ఆర్డీఓ, తహసీల్దార్, ఆఫీస్ చుట్టూ తిరిగి విసుగొస్తుందన్నారు. అధికారులు రేపు మాపు అంటూ కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. అభివద్ధికి సహకరించాలని సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్ రావు, కలెక్టర్ వెంకట్ రామ్ రెడ్డి హామీలు ఇచ్చారని, హామీలు ఆగమై, అధికారులు ట్రాన్స్ఫర్ అయ్యారని తెలిపారు. మా బాధ ఎవరికి చెప్పొకోవాలో తెలువక ఓపికనశించి రోడ్డెక్కామన్నారు. నాలుగేళ్ల క్రితం ఉన్న ఊరు ఖాళీ చేశామని, ఇల్లు ఇస్తామని, డబ్బులు ఇస్తామని, ప్లాట్లతో ప్యాకేజీ ఇస్తామని ఆగం చేశారని మొరపెట్టుకున్నారు. లోకల్, నాన్ లోకలంటూ ప్యాకేజీ తప్పించుకోవడానికి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. '18 సంవత్సరాల వయసు వల్ల ప్యాకేజీలో 10 రోజు తక్కువ ఉన్న ప్యాకేజి బంధు అంటున్నారు. ఒంటరి మహిళల ఇండ్లు ఖాళీ చేయిస్తున్నారు. మల్లన్న సాగర్ ప్రాజెక్టులో భూ స్థలాలు సర్వం కోల్పోయాం. ఇక్కడ భూములకు భూములు ఇస్తామని నమ్మబలికి మోసం చేశారు. ఆర్ అండ్ ఆర్ కాలనీలో తాత్కాలిక ఇండ్లలో జీవనం కొనసాగిస్తున్నాం. హైదరాబాద్, నిజామాబాద్ లో ఉన్నారంటూ ఇండ్ల స్థలాలు కేటాయించడం లేదు. ఇక్కడ బతుకుదేరువులేకే బయటకు వెళ్లి బతుకుతున్నాం. ముంపునకు గురైన వాళ్లే బయట బతుకుతున్నారు. తప్ప అక్కడ బతికి వచ్చి ఇక్కడ సాయం కోసం అడగడం లేదు. ఇటీవల గజ్వేల్ మున్సిపాలిటీలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారుల కేటాయించారు. మాకు సాయం అందక ముందే వారికి మేము ఉంటున్న ఇండ్లు ఇస్తామని ఖాళీ చేయమంటున్నారు. మాకు న్యాయం జరిగే వరకు కదిలేదే లేదు' అని నిరసన వ్యక్తం చేశారు. సుమారు 3 గంటలు రాస్తారోకో ధర్నా నిర్వహించారు. సింగాయపల్లి చౌరస్తా నుంచి ఐదు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. విషయాన్ని తెలుసుకున్న గజ్వేల్ ఏసీపీ మదత రమేష్ గౌడ్ సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. వారు ససేమీరా ఒప్పుకోకపోవడంతో రెవెన్యూ అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. అంతకుముందు సుమారు 3 గంటల పాటు ఎవరి మాట వినని బాధితులు ఏసీపీ మాటకు కట్టుబడి ధర్నా విరవించారు. ధర్నాలో ముంపు గ్రామాల సర్పంచులు దమంచ ప్రతాపరెడ్డి, సిద్దిపేట బాలయ్య, కొలిచల్మస్వామి, గోగ్లోత్ చిన్న రజిని గోవింద్, మద్దూరి రాములు, ఉన్నారు. అనంతరం ప్రజ్ఞాపూర్ ఏసీపీ ఆఫీసులో జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డిని పరిధిలో వద్దకు రప్పించారు.అడిషనల్ కలెక్టర్ బాధితులతో మాట్లాడి మీ సమస్యలను ప్రభుత్వం దష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగే విధంగా కషి చేస్తానని హామీ ఇచ్చారు. మీ సమస్యలపై నివేదికలు సిద్ధమయ్యాయని పేర్కొన్నారు.

ఎవ్వరు చేయలేని త్యాగం మేము చేశాం

తెలంగాణ వస్తే మా బతుకులు బాగుపడతాయి అనుకున్నాం. మల్లన్న సాగర్‌తో తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలం అవుతుందన్నారు. అందుకు కొండపాక మండలంలో 14 గ్రామాలను ఖాళీ చేయాలన్నారు. గుండెని రాయి చేసుకుని గ్రామాలను ఖాళీ చేసేందుకు ఒప్పుకున్నాం. ఐదేళ్లు గడుస్తున్న ఇంతవరకు పూర్తిస్థాయిలో మాకు న్యాయం జరగలేదు. అధికారుల చుట్టూ తిరిగి అలసిపోయాం. చివరకు కుటుంబాన్ని సాకలేక ఆత్మహత్యలే శరణ్యంగా ఆర్ అండ్ ఆర్ కాలనీలో పరిస్థితి నెలకొంది. అధికారులు మాకేం పట్టదన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా మాపై దయతలిచి ప్యాకేజీ సాయాన్ని అందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం.



- గుడూరి రాములు, మాజీ జెడ్పిటిసి, పల్లెపహాడ్

సర్వం కోల్పోయాం.. సాయం అందకపాయే



మల్లన్న సాగర్ ప్రాజెక్టులో సర్వం కోల్పోయాం. అభివద్ధిని అడ్డుకోవద్దు అంటే మేము అన్యాయమైన పర్వాలేదని ఒప్పుకున్నాం. ఇప్పటిదాకా సాయం అందక వ్యవసాయం చేసుకునేందుకు భూములు లేక ఎన్నో అవస్థలు పడుతున్నాం. ఇచ్చిన డబుల్ బెడ్ రూమ్ లు సరిగా లేక ఇబ్బందులు పడుతున్నాం. మహిళలు చేసుకునేందుకు పని లేక ఆర్ అండ్ ఆర్ కాలనీ నుండి 40 కిలోమీటర్ల దూరంలో రూ. 400 కూలికి వెళుతున్నారు.ప్యాకేజీని అందరికీ అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

- చింతకింది కనకయ్య, పలెపహాడ్

ఉన్న అధికారులు వెళ్లిపోయారు



అన్ని సదుపాయాలతో కూడిన సౌకర్యాలు కల్పిస్తామని అధికారులు సిద్దిపేట జిల్లా నుండి వెళ్లిపోయారు. వారు ట్రాన్స్ఫర్ కావడంతో కొత్తగా వచ్చిన అధికారులను అడిగితే మాకు తెలువది తెలుసుకొని చెబుతాం అంటున్నారు. ఆఫీసు చుట్టూ తిరిగి అలసిపోయాం. ఓపిక నశించడంతో మా బాధ ఎవరితో చెప్పుకోవాలో తెలువక రోడ్డెక్కాం. మాకు న్యాయం చేస్తామంటే ఊరుకుంటాం. లేదంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తాం. సర్వం కోల్పోయిన మాకు న్యాయం చేయండి.

- ఎర్ర బాబు పల్లెపహాడ్

మా పరిస్థితి పగోళ్లకు రావద్దు



పగవాళ్లకైనా మాలాంటి పరిస్థితి రావద్దని కోరుకుంటున్నాం. ఆర్ అండ్ ఆర్ కాలనీలో ఉంటున్నామనేదే నిజం. కానీ అక్కడ ఎలాంటి పరిస్థితి ఉంది అనేది ఏ ఒక్కరికి తెలవదు. చేసుకోవడానికి పని లేదు, తినడానికి తిండి లేదు. ఉన్నయి కోల్పోయి చేతులతో ఖాళీగా పెట్టుకొని బ్రతుకుతున్నాం. ఇప్పుడు అన్ని ఆంక్షలు పెట్టి అధికారులు ఒంటరి మహిళలు, నాన్ లోకల్ అంటూ ఇండ్లు గుంజుకుంటున్నారు. మాకు న్యాయం చేయాలని రోడ్డు ఎక్కాం. లేదంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తాం. సర్వం కోల్పోయిన మాకు న్యాయం చేయండి.

- బాల్ నరసయ్య పల్లెపహాడ్

కాళేశ్వరంతో నిండు కుండలా చెరువులు

- కేసీఆర్‌తో ప్రతి రైతుకు భరోసా
- రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ - చిన్నకోడూరు

నాడు తెలంగాణలో కైకిలి దొరకని పరిస్థితి, కానీ నేడు తెలంగాణలో కైకిలోళ్లు దొరకని పరిస్థితి నెలకొన్నదని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూర్ మండలం ఇబ్రహీంనగర్ గ్రామంలో రైతు వేదిక, బుడగ జంగాల కమ్యూనిటీ హాల్, గ్రామ పంచాయితీ భవనం, మహిళా మండలి భవన్, మురికి కాల్వల నిర్మాణ పనులకు జెడ్పీ చైర్ పర్సన్ రోజా రాధాకృష్ణ శర్మ, ఎంపిపి కూర మాణిక్యరెడ్డితో కలిసి ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు నెలలోగా రైతులందరికీ లక్ష రూపాయల రుణం మాఫీ చేస్తామని చెప్పారు. బావులకు మీటర్లు పెడతామని బీజేపీ, మూడు గంటలే కరెంటు చాలని కాంగ్రెస్ చెబుతుంటే.. మీకు వెన్నంటే నేనున్నానని ధైర్యంగా మూడు పంటలు పండించాలని రైతులకు సీఎం కేసీఆర్ ధీమా ఇస్తున్నారని తెలిపారు. ఆయన్ను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. అంతకు ముందు పీఏసీఎస్ చైర్మన్ ముల్కల కనకరాజు పొలంలో 4 ఎకరాల ఆయిల్ ఫామ్ సాగుకై మొక్కలు నాటారు. ఈ మేరకు బీఆర్ఎస్ పార్టీకి ఇతోధికంగా గ్రామ వీఓఏలు రూ.1016 విరాళంగా అందించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రైతుకు ఏలాంటి తిప్పలు లేవని, కేసీఆర్ తో ప్రతీ రైతుకు భరోసా దొరికిందని రాష్ట్ర మంత్రి హరీశ్ వెల్లడించారు. కష్టపడి కాళేశ్వరం కట్టి కాల్వ తీస్తే ఇబ్రహీంనగర్ పెద్ద చెరువు నిండిందని, 30 ఏళ్ల నుంచి





చెరువు నిండగా చూడని మీరు ఇగ బతికున్నంత కాలం ఎండగా చూడరని స్పష్టం చేశారు. ఇబ్రహీంనగర్-మందపల్లి పెద్దవాగు పై 6 వరకూ చెక్ డ్యాములు నిర్మించుకోవడంతో యేటా 10సార్లు చెక్ డ్యాములు పొంగుతున్నాయని ఇదే మనం సాధించిన గొప్పమార్పుగా చెప్పుకొచ్చారు. ఇబ్రహీంనగర్ లో గతేడాది వానాకాలం 1682 ఎకరాలు, ఈ యాసంగిలో 1890 ఎకరాల వరినాట్లు వేశారని, గ్రామంలో 15 మంది రైతు కుటుంబాలకు రైతుభీమా అబడించినట్లు తెలిపారు. ఢిల్లీ నగరం, ఇతర రాష్ట్రాల్లో కరెంటు కోతలు ఉన్నాయని, తెలంగాణలో మాత్రం 24 గంటలు నాణ్యమైన కరెంటు సరఫరా చేస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ అని చెప్పారు. దేశానికే ధాన్యాగారంగా తెలంగాణ రాష్ట్రం మారిందని, పక్క రాష్ట్రాల ముఖ్యమంత్రులు తెలంగాణలో పండించిన బియ్యం కావాలని కోరుతున్నారని వెల్లడించారు. ఆయిల్‌పామ్ సాగు విరివిగా చేసేందుకు రైతులు ముందుకొస్తే ప్రభుత్వం తరపున సహకారాన్ని అందిస్తామని తెలిపారు. ఎక్కడికెళ్లినా సిద్ధిపేట అంటే మీ గౌరవం, ప్రతిష్ట పెంచానని, ఈ గౌరవం, ప్రతిష్ట మీరిచ్చిందేనని, దీన్ని కాపాడాల్సిన బాధ్యత మీదేనని, ఎన్నికలంటే ఐదేళ్లకోసారి వచ్చే వాళ్ళ మోజు, మాయలో పడొద్దని, మీ కష్టాల్లో ఎప్పుడూ మీ వెంట ఉంటున్న నన్ను ఆశీర్వదించాలని, నాపై మీ ప్రేమ, ఆదరాభిమానాలు కాపాడుకుంటానని భరోసా ఇచ్చారు. గ్రామ ప్రజల కోరిక మేరకు కావాల్సిన పనులు వెంటనే మంజూరు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

పర్యాటక క్షేత్రంగా రంగనాయక సాగర్



నవ తెలంగాణ-సిద్దిపేట

త్వరలోనే భారత దేశ చిత్ర పటంలో సిద్ధిపేట రంగనాయక సాగర్ పర్యాటక క్షేత్రంగా మారబోతోన్నదని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. సిద్ధిపేటను చదువులకు నిలయంగా చేసుకున్నామని, జిల్లా ఏర్పాటు, గోదావరి జలాలు, రైలు కలలు నెరవేర్చుకున్నామని అన్నారు. సిద్ధిపేట క్యాంపు కార్యాలయంలో ఆదివారం మధ్యాహ్నం చిన్నకోడూర్ మండలం చంద్లాపూర్ గ్రామ రెడ్డి సంఘ బాధ్యులతో సమావేశంలో మాట్లాడారు. చంద్లాపూర్ గ్రామ రెడ్డి సంఘ భవనం కోసం అనువైన స్థలాన్ని కేటాయించి, మొదటి దశలో భవన నిర్మాణం కోసం రూ. 30 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం సిద్దిపేట శివారు బూర్గుపల్లిలో మహిధర ఆవాస లగ్జరీ విల్లాస్, అపార్ట్మెంట్ బ్రోచర్ ను మంత్రి హరీశ్, మహిధర ఆవాస చైర్మన్ ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డిలు కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అద్భుతమైన లగ్జరీ విల్లాస్ ప్రాజెక్టు సిద్దిపేటకు రావడం సంతోషంగా ఉందన్నారు. మరిన్ని గేటెడ్ కమ్యూనిటీ విల్లాస్ రావాలని, ఇందు కోసం మరింత మంది కన్స్ట్రక్షన్ మిత్రులు ముందుకు రావాలని కోరారు. హైదరాబాదులో అభివృద్ధి అద్భుతంగా జరిగిందని రజనీకాంత్ ప్రశంసించారని గుర్తు చేశారు. అపారమైన అనుభవం ఉన్న వ్యక్తి ప్రశాంత్ అని కొనియాడారు. కరోనా అనంతరం ప్రజల జీవనశైలిలో మార్పు వచ్చిందని, ఆరోగ్య, ఆహ్లాదకరమైన వాతావరణంలో జీవించాలనే నిర్ణయానికి వచ్చారని తెలిపారు. ప్రభుత్వం ద్వారా ఎంతో అభివృద్ధి చేపట్టామని, ప్రభుత్వేతర ప్రాజెక్టులు కూడా సిద్ధిపేటకు రావాలని, తేవాలని ఒక్కొక్కటిగా నెరవేర్చుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సినీ నటుడు శివారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కట్టుకున్నోడు కాదన్నాడు

పోలీసులను ఆశ్రయించిన అమ్మాయి







నవ తెలంగాణ టేక్మాల్

టేక్మాల్ గ్రామానికి చెందిన తుడుం రేణుక, ప్రేమ్ కుమార్‌గౌడ్ 5 సంవత్సరాల నుంచి ఇద్దరూ ప్రేమించుకున్నారు. వీరిద్దరూ షేర్‌లింగంపల్లి ఆర్య సమాజంలో వివాహం చేసుకున్నారు. ప్రేమ పెళ్లి ఇప్పుడు పెద్ద ఇబ్బందులకు దారితీసింది. ప్రేమ్ కుమార్ గౌడ్ కొద్ది రోజుల నుంచి భార్య తుడుం రేణుకను అదనపు కట్నం కోసం వేధించడం మొదలుపెట్టాడు. దీంతో అమ్మాయి న్యాయం కోసం ప్రేమ్‌కుమార్ ఇంటిదగ్గర కుటుంబ సభ్యులతో కలిసి నిరాహార దీక్ష చేపట్టింది. 'ప్రేమ్ కుమార్‌గౌడ్‌తో మాకు ఎలాంటి సంబంధం లేదు. అతను ఎస్సి కులానికి చెందిన అమ్మాయిని వివాహం చేసుకున్నాడని తెలిసిన తర్వాత అతడిని మేం ఇంట్లో నుంచి పంపించాం' అని ప్రేమ్‌కుమార్ గౌడ్ కుటుంబీకులు చెబుతున్నారు. ఏమైనా ఉంటే ప్రేమ్ కుమార్‌గౌడ్ పై చర్య తీసుకోవాలని తెగేసి చెబుతున్నారు. వారం రోజుల క్రితం ప్రేమ్ కుమార్ గౌడ్‌పై తుడుం రేణుక టేక్మాల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఆదివారం రేణుక తన తండ్రిని, తల్లిని తీసుకొని ప్రేమ్ కుమార్‌గౌడ్ ఇంటి దగ్గర నిరాహార దీక్ష చేపట్టారు. రేణుక ప్రైవేట్ కంపెనీలో కస్టమర్ రిలేషన్స్ ఆఫీసర్గా విధులు నిర్వహిస్తున్నారు. బ్యాంకు నుంచి రూ.6 లక్షల రుణం తీసుకున్నారు. 'నీవు ఎస్సీ కులానికి చెందిన వ్యక్తివి. మా ఇంట్లో వాళ్లు ఒప్పుకోడం లేదు. నీతో కాపురం చేయలేనని ప్రేమ్‌కుమార్‌గౌడ్ అన్నాడు. నాకు మాయమాటలు చెప్పి ప్రేమ్‌కుమార్‌గౌడ్ నన్ను ఇంట్లో ఒంటరిగా వదిలేసి వెళ్లిపోయాడు' రేణుక తెలిపారు. వెంటనే బిరంగూడ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశానని తెలిపారు. పోలీసులు అతన్ని వెతికి పట్టుకున్నారని చెప్పారు. ఇప్పటికైనా తనకు న్యాయం చేయాలని రేణుక కోరుతున్నారు.

కురువ గడ్డ.. సిరుల పంట

- మానవ సంబంధాలను మైమరిపిస్తున్న వేళ
- గుంట ధర రూ.15 లక్షలు పలుకుతున్న వైనం
- ఒక్కొక్కరికి 2 నుంచి 3 ఎకరాలపైనే వ్యవసాయ భూములు
- ఆస్తితగాదాలతో హత్యలకు తెరలేపుతున్న అప్పాజీపల్లి







నవతెలంగాణ- కొల్చారం

ఏడుపాయల కురువ గడ్డ సిరులు కురిపిస్తోంది. ఒకప్పుడు సాగుకు పనికిరాని వ్యవసాయ భూమి.. నేడు కోట్లకు పడిగేత్తుతోంది. ఈ కురువ గడ్డపై ప్రత్యేకంగా కొల్చారం మండలం అప్పాజీపల్లి గ్రామంలోని కొందరికి ఒక్కొక్కరికి సుమారు 2 నుంచి 3 ఎకరాలపైనే వ్యవసాయ భూములు ఉన్నాయి. ఇటీవల రియల్ ఎస్టేట్‌కు రెక్కలు రావడంతో కొన్నేళ్లుగా పడావుగా ఉన్న భూములను చదును చేశారు. ఈ కురవ గడ్డ ఏడుపాయల ఆలయానికి అతి సమీపంలో ఉండటం... దీనిని ఆనుకుని ఆలయానికి ప్రధాన రహదారి నిర్మాణం చేపట్టంతో ఒక్కసారిగా దాని విలువ కోట్లకు పడిగేత్తింది. గుంట ధర రూ.10 నుంచి 15 లక్షలు అంటే ఎకరం విలువ సుమారు రూ.5 కోట్ల నుంచి రూ.6 కోట్లకు క్రయవిక్రయాలు జరుగుతుండటం చర్చనీయాంశంగా మారింది. దీంతో ఆ గ్రామంలో ఆస్తితగాదాలు అనునిత్యం చోటు చేసుకుంటున్నాయి. ఎన్నో కుటుంబాల మధ్య తల్లి, కొడుకు, అన్న, తమ్ముడు, అక్కా, చెల్లి, తండ్రి అనే మానవ సంబంధాలను మైమరిచిపోయి హత్యలకు తెరలేపుతున్నారు. ఒకప్పుడు మానవతా దృక్పథంతో వెలిగిన అప్పాజీపల్లి నేడు ఫ్యాక్షనిజంగా మారింది. ఇందుకు నిదర్శనం గ్రామానికి చెందిన తిమ్మక్కపల్లి ప్రవీణ్‌పై సొంత తమ్ముడే ఆస్తితగాదాలతో అర్ధరాత్రి నిద్రిస్తున్న తరుణంలో ఒంటిపై పెట్రోల్ పోసి నిప్పంటించి హత్యాయత్నానికి పాల్పడి పోలీసుల ముందు లొంగిపోవడం సంచలనానికి దారితీసింది. అంతేకాకుండా ఇటీవల కాలంలో అదే గ్రామంలో ఆస్తితగాదాలతోనే గ్రామానికి చెందిన కొంగోటి షేకులు (25) సొంత బావల చేతిలో హత్యకు గురైయ్యాడు. వరుస ఘటనలతో గ్రామస్తులు బిక్కుబిక్కుమంటూ జీవనం కొనసాగుతున్న పరిస్థితి. మరికొన్ని ఘటనలు ఆత్మహత్యలుగా ఉండటం పలు అనుమానాలకు తావిస్తోంది. అంతేకాకుండా ఎన్నో చోరీలతో చింతల సిద్దయ్య ఇంట్లో 9 తులాల బంగారు ఆభరణాలు, 20 తులాల వెండి చోరీకి గురైంది. ఇలా చెప్పుకుంటూపోతే మరెన్నో ఘటనలు చోటు చేసుకున్న నందర్భాలున్నాయి. ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు గ్రామంపై ప్రత్యేక దృష్టి పెట్టి కఠినమైన చర్యలు తీసుకునేవిధంగా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పల్లెగా ఉన్న అప్పాజీపల్లి పట్టణంగా..

ఒకప్పుడు పూరిగుడిసెలతో ఉన్న అప్పాజీపల్లి గ్రామం. నేడు ఏడుపాయల పుణ్యమా అంటూ పట్టణంగా వెలుగొందుతోంది. పెద్ద పెద్ద బిల్డింగ్ లను నిర్మించుకుని నివాసం ఉంటున్నారు. గ్రామం మీదుగా జాతీయ రహదారి నిర్మించడం అందుకు తోడుగా ఏడుపాయల దేవస్థానం దినదినాభివృద్ధి చెందడం, ఆలయానికి అతీసమీపంలోని కురువ గడ్డ పై కొందరికి వ్యవసాయ భూములు ఉండటం అన్నిరకాల కలిసోస్తోంది. దీంతో గ్రామంలో పూరిగుడిసెలు తొలగించి వివిధ హంగులతో ఇంటి నిర్మాణాలు చేపట్టడంతో నాటి పల్లె నేడు పట్టణంగా మారుతోంది.

సర్పంచ్‌లపై మండిపడ్డ దళితులు

- ఓట్ల సమయంలోనే అందరూ కావాలా.. అంటూ నిలదీత
- దళితుల్లో రాజుకున్న దళిత బంధు పంచాయితీ
- నిజమైన పేద దళితులకు దక్కని దళితబంధు పథకం



నవతెలంగాణ జగదేవపూర్

సర్పంచ్‌లు తమకు గులాం గిరి చేసే వాళ్లకు మాత్రమే దళిత బంధు రాస్తున్నారని దళితులు ఆదివారం రోడ్డెక్కి ధర్నా చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళితబంధు పథకం దళితులను ఆవేశానికి గురి చేసింది. దళిత బందు పథకంతో దళితులకు న్యా యం జరుగుతుందనుకుంటే వారి ఐకమత్యంలో చిచ్చు పెట్టింది. జగదేవపూర్ మండలంలోని నిర్మ ల్‌నగర్, బస్వాపూర్, తీగుల్, తి మ్మాపూర్‌తో పాటు మరికొన్ని కొన్ని గ్రామాల్లో ధర్నాలు నిర్వహించారు. స ర్పంచ్‌లు దళితులకు తెలియకుండానే దళితబంధు లబ్ధిదారులను ఎన్నిక చేయడం ఏంటని ధర్నాకు దిగారు. వార్డ్ సభ్యులకు సర్పంచ్‌లకు దళితబంధు రాసుకోవడం కాదు నిజమైన వారికి న్యాయం చేయాలన్నారు. నమ్మి ఓట్లు వేస్తే చేసే న్యాయం ఇదేనా అంటూ ఆదివారం ధర్నాకు దిగారు. రాష్ట్ర ప్రభుత్వం చెప్పింది ఏంటి? చేసింది ఏంటి? అని ప్రశ్నించారు. దళితుల్లో ఎకరాల కొద్దీ భూమి ఉండి వ్యవసాయం ఉన్న వారే దళిత బంధుకు ఎన్నికవ్వడం ఏంటని ప్రశ్నించారు.

నిజమైన పేదలకు దక్కని దళితబంధు

మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో నిజమైన దళితులకు దళితబంధు దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరాల కొద్దీ భూమి ఉన్నవారికి దళితబంధు ఇవ్వడంలో ఆంతర్యం ఏంటని వాపోయారు. దళితబంధు దళితులకు సంబంధం లేకుండా దళిత కార్యకర్తలకు మాత్రమే ఇచ్చారని ఆరోపించారు. నాయకులకు గులాం గిరి చేసే వాళ్లకే దళితబంధు ఇస్తారా అంటూ వాపోయారు. నిజమైన దళిత పేదలకు పథకం అందించాలన్నారు.

కుమ్మర్ల జెండా ఆవిష్కరణ



నవతెలంగాణ-నంగునూరు

సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో నంగునూరు కుమ్మర్ల అధ్వర్యంలో కుమ్మర్ల జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన సిద్దిపేట జిల్లా కుమ్మర్ల సంఘం అధ్యక్షుడు దరిపల్లి శ్రీనివాస్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు దరిపల్లి శ్రీనివాస్, జిల్లా నాయకులు, మండల అధ్యక్షుడు అనంతారం నగేష్, నంగునూరు కుమ్మర్ల సంఘం నాయకులు మాట్లాడుతూ కుమ్మర్లను బలోపేతం చేయడానికి కుమ్మర్లు అభివృద్ధి పథంలో ముందుకు నడిపేందుకు మంత్రి హరీష్ కృషి చేస్తున్నారన్నారు. కుమ్మర్లకు జిల్లాలో రెండు ఎకరాలు కేటాయించి అందులో సాంకేతిక పరిజ్ఞానంతో మట్టి పాత్రల తయారీ కోసం మిషనరీల కోసం మంత్రి 2 కోట్ల ఇరవై లక్షల రూపాయల ప్రొసీడింగ్ ఇచ్చారని గుర్తు చేశారు. త్వరలో అట్టి పైలట్ ప్రాజెక్ట్ కు శంకుస్థాపన చేసుకోబోతున్నామన్నారు. నంగునూరు సంఘం కృషి వల్ల ఆదివారం జెండా ఆవిష్కరించడం కుమ్మర్ల అభివృద్ధికి తొలి మెట్టు అని పేర్కొన్నారు.అదే విధంగా ప్రతి మండలంలో కుమ్మర్ల జెండా ఆవిష్కరణకు ముందుకు రావాలని సూచించారు. చట్ట సభలలో కుమ్మర్లను గుర్తించి కుమ్మర్లకు ఉన్నత పదవులను కేటాయించాలని కోరారు. కుమ్మర్ల అభివృద్ధికి కుమ్మర్ల సేవకు ఎల్లప్పుడూ కృషి చేస్తానని జిల్లా అధ్యక్షుడు దరిపల్లి శ్రీనివాస్ అన్నారు.నంగునూరు ప్రజాప్రతినిధులు చౌడుచెర్ల జైపాల్ రెడ్డి, కోల రమేష్ గౌడ్, కోల మహేందర్ గౌడ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కుమ్మర్ల సంఘం నాయకులు నెల్లుట్ల పుల్లయ్య, నెల్లుట్ల రాములు, శనిగరం కనకయ్య, నార్లపురం శ్రీనివాస్, రామ్మోహన్, తిరుపతి, విజయ్, భూమయ్య, రవీందర్, సుధాకర్, నెల్లుట్ల కనకయ్య, పురుషోత్తం, సత్యనారాయణ, లక్ష్మినర్సు, నర్సింలు, యువ నాయకులు నెల్లుట్ల శ్రీకాంత్, శ్రీనివాస్, గణేష్, శ్రీహరి, అంబదాస్, నవీన్, నిరంజన్, రాజేందర్, నవీన్, సాగర్, అజయ్, రాము, రాజు, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇష్టారాజ్యంగా జాతీయ జెండాలు



నవతెలంగాణ-బెజ్జంకి

ఇంటింటా జాతీయ జెండాలను పంపిణీ చేసి స్వాతంత్ర్య దినోత్సవాన్ని అంగరంగవైభవంగా నిర్వహించుకోవాలనే గొప్ప సంకల్పంతో ప్రభుత్వం జాతీయ జెండాలను ఇంటింటా పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఆదివారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ జాతీయ జెండాను అగౌరవపరిచేలా ఎక్కడ పడితే అక్కడే భద్రపర్చడం శోచనీయం. ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల పోరాట ఫలితమే స్వాతంత్ర్య భారత దేశమని ప్రజాప్రతినిధులు చెబుతూనే జాతీయ జెండాలను అగౌరపరచడమేంటని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ చూపి జాతీయ జెండా గౌరవాన్ని కాపాడాలని పలువురు సూచిస్తున్నారు.

చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటుకు విరాళం



నవతెలంగాణ ములుగు

మండల పరిధిలోని తునికి బొల్లారం ఆర్ అండ్ ఆర్ కాలనీ మామిడాల గ్రామంలో చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటుకు ఆదివారం ఏజెడ్ ఫౌండేషన్ అధ్యక్షులు జుబేర్ పాషా రూ.11 వేల విరాళం అందజేశారు. జుబేర్ పాషా మాట్లాడుతూ అన్ని వర్గాల అభ్యున్నతికి, సంక్షేమానికి సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావు పెద్దపీట వేస్తున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయం అన్ని వర్గాల సమగ్రాభివృద్ధి అని తెలిపారు. కార్యక్రమంలో గణేష్ శ్రీకాంత్ బాలకృష్ణ నాగేష్ మధు పాండు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిన బుచినెల్లి కాంగ్రెస్, బీజేపీ నాయకులు

నవతెలంగాణ-జహీరాబాద్



మండలంలోని బుచినెల్లి గ్రామ కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన 40 మంది నాయకులు జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు సమక్షంలో ఆదివారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందంర్భంగా జరిగి న కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అన్ని వర్గాల అభివృద్దే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. బీఆర్‌ఎస్‌లో చేరిన వారిలో ఇండిపెండెంట్ మహేష్ వార్డ్ సభ్యులు, దశ్రత్, నర్సింలు, మల్లికార్జున్, శివకుమార్, ఆంజనేయులు, వెంకట్, మహేష్, మనోజ్, వీరణ, నరేష్, సాయికుమార్, శ్రీకాంత్, అశోక్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మెన్ పెంటారెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు తట్టు నారాయణ, గ్రామాధ్యక్షుడు గోవింద్ రెడ్డి, ఎంపీటీసీ బస్వరాజ్, మండల బీసీ సెల్ అధ్యక్షులు అమిత్ కుమార్, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ దేవతల ఆలయాలభివృద్ధికి కృషి చేస్తా

నవతెలంగాణ-సంగారెడ్డి



గ్రామ దేవతల ఆలయాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని టీఎస్ హెచ్‌డీసీ చైర్మెన్, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. ఎదుమైలారం ఎల్లమ్మ గుడి నిర్మాణం గురించి పలువురు గ్రామస్తులు సంగారెడ్డి పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో చింతా ప్రభాకర్‌ను ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆలయాభివృద్ధికి సహకరించాలని కోరారు. దీంతో ఆయన వెంటనే స్పందించి.. ఆలయాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు నక్క నాగరాజ్ గౌడ్, ఎద్దుమైలారం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ సత్యనారాయణను సత్కరించిన కౌన్సిలర్

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

నూతనంగా ఎమ్మెల్సీగా ఎన్నికైన కె.సత్యనారాయణను బొల్లారం మున్సిపల్ రెండో వార్డు కౌన్సిలర్ వారాల గోపాలమ్మ వెంకటయ్య ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ సీనియర్ నేత వారాల వెంకటయ్య, బీసీ కాలనీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-జిన్నారం

పటాన్చెరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నేడు(సోమవారం) కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని బీఆర్‌ఎస్ జిన్నారం మండలా ధ్యక్షులు నాయికోటి రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు. నేటి ఉదయం 8:00 గంటలకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ కుంచాల ప్రభాకర, బిఆర్‌ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంకటేశం గౌడ్ పలువురు ప్రజాప్రతినిధులు లబ్ధిదారులకు చెక్కులు అందిస్తారన్నారు. కాగా జిన్నారం మండలం నుంచి లబ్ధిదారులు వడ్డే లలిత-కొడకంచి-పుట్టగూడ, ఎంకరి లక్ష్మి-మాదారం,కురుపల్లి ఆకాంక్ష-అండూర్, పుట్టి కమలమ్మ-జిన్నారం, బండమీది రేణుక-గడ్డపోతారం-కిష్టయ్య పల్లి, గడ్డమీద ఎల్లమ్మ, కుమ్మరి గోవర్ధన్ లు సకాలంలో హాజరై చెక్కులు అందుకోవాలని రాజేష్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు సర్పంచులు ఎంపీటీసీలు, నాయకులు డిఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు.



20 ఏండ్ల కల సహకారం

రూ.50 లక్షలతో సీసీ రోడ్డు పనులు పూర్తి

నవతెలంగాణ-జోగిపేట

రోడ్డు సక్రమంగా లేక గత 20 ఏండ్లుగా ఇబ్బందులు పడుతున్న జోగిపేట మున్సిపల్ పరిధిలోని 20వ వార్డు కాలనీ వాసులకు.. ఎట్టకేలకు దెబ్బతిన్న రోడ్డు నుంచి ఉపశమనం కలిగింది. ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆదేశాలతో 20వ వార్డు కౌన్సిలర్ చందర్ నాయక్ సారథ్యంలో రూ.50 లక్షలతో సీసీరోడ్డు పనులు పూర్తి చేశారు. దీంతో తమ 20ఏండ్ల కల సహకారమైందని కాలనీవాసులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.కాలనీలో అవసరమున్న చోట సీసీ రోడ్డులు, మురికి కాలువల నిర్మాణం చేపట్టి అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళుతున్నట్టు కౌన్సిలర్ చందర్ నాయక్ తెలిపారు.



ఎన్ఎంఆర్ యువసేన ఆధ్వర్యంలో ఆర్థికసాయం

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపాల్టీ పరిధిలోని బాలాజీ నగర్‌కు చెందిన కృష్ణయ్య అనారోగ్యంతో బాధపడుతున్నాడు. వైద్య చికిత్స కోసం డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నాడు. ఈ విషయం ఆరో వార్డు కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి తెలుసుకుని ఎన్ఎంఆర్ యువసేన వారితో మాట్లాడి.. ఆదివారం రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆర్థిక సహాయం అందజేసిన కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్‌రెడ్డికి కృష్ణయ్య కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

'ఛలో కోరుట్ల'కు బయల్దేరిన పద్మశాలీలు



నవతెలంగాణ-జోగిపేట

పద్మశాలి రాజకీయ యుద్ధభేరి కార్యక్రమంలో భాగంగా ఆదివారం జోగిపేట నుంచి పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు పడిగే సత్యం ఆధ్వర్యంలో 'ఛలో కోరుట్ల' కార్యక్రమానికి బయల్దేరి వెళ్లారు. జోగిపేట నుంచి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనాల్లో పద్మశాలి సంఘం నాయకులు తరలి వెళారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సత్యం మాట్లాడుతూ.. పద్మశాలిలు ఐక్యంగా ఉండి తమ హక్కుల సాధన కోసం పాటుపడాలన్నారు. తరలి వెళ్ళిన వారిలో పద్మశాలి సంఘం నాయకులు సత్యం, రమేష్, లక్ష్మణ్, బాల్‌రాజ్ తదితరులున్నారు.

మహిళా సాధికారత కాంగ్రెస్‌తోనే సాధ్యం

నవతెలంగాణ-ఝరాసంగం



దేశంలో మహిళా సాధికారత మరియు నాయకత్వాన్ని ప్రోత్సహించడానికి తెలంగాణ యువజన కాంగ్రెస్ విభాగం 'శక్తి సూపర్ షీ' క్యాంపెయిన్‌ను మొదలు పెడుతున్నట్టు యువ జన కాంగ్రెస్ విభాగంజిల్లా అధ్యక్షుడు ఉదయ్ శంకర్ పటిల్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. శక్తి సూపర్ షీ లో రెండు విభాగాలు ఉంటాయని.. ఇందిరా ఫెలోషిప్‌తో పాటు శక్తి క్లబ్‌లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఏ రాజకీయ పార్టీతో సంబంధం లేకుండా సమా జంలోని మహిళల అభ్యున్నతికి, సమాజంలో మార్పు తీసుకురా వాలనే ఉద్దేశం ఉన్నవారు.. వారి సమస్యలను లేవనెత్తడానికి ఈ క్లబ్ ఒక వేదికగా అవు తుందన్నారు. మహిళలు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకొని రాజకీయాల్లో చేరాలనేది ఇందిరా ఫెలోషిప్ ఆకాంక్ష అన్నారు. ఫెలోషిప్ కొరకు దరఖాస్తు చేసుకునేందుకు ఒక దరఖాస్తు పత్రం నింపాలన్నారు. ఎంపికైన సభ్యుల కోసం ఒక పరీక్షతోపాటు ఓరియంటల్ ప్రోగ్రాం ఉంటుందన్నారు. ఆగస్టు 14 నుండి ఇందిరా ఫెలోషిప్ ప్రారంభించబ డుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఆగస్ట్ 15వ రోజు మహిళలతో జెండావం దనం చేసి ప్రారంభించనున్నట్టు తెలిపారు.

ఆజాది కా అమృతోత్సవ్ ర్యాలీ

నవతెలంగాణ-సంగారెడ్డి



బీజేపీ సంగారెడ్డి నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ పోచారం రాములు ఆధ్వర్యంలో 'ఆజాది కా అమృతోత్సవం'లో 'నా మట్టి-నా దేశం' కార్యక్రమంలో భాగంగా కంది గ్రామ పాండు రంగ స్వామి ఆలయం నుంచి పాత బస్టాండ్ అంబేద్కర్ స్టాచ్యూ వరకు తిరంగా యాత్ర బైక్ ర్యాలీని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సంగారెడ్డి అసెంబ్లీ ఇంచార్జి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వర్ రావు దేశ్ పాండే, విష్ణువర్ధన్ రెడ్డి, సురేందర్, కొండాపురం జగన్, మందుల నాగరాజు, రమేష్, పవన్ ముదిరాజ్, యశ్వంతు, రాకేష్, మురళీధర్‌రెడ్డి, మీనాగౌడ్, నల్ల నరసింహారెడ్డి, ఆకుల సాయికుమార్, హనుమంత్ రెడ్డి, పాపన్న అంబాదాస్ తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల మంజూరీ పట్ల సీఎం, మంత్రికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు

నవతెలంగాణ-జహీరాబాద్



జహీరాబాద్ నియోజకవర్గంలో నూతనంగా డిగ్రీ కళాశాల బీఎస్సీ హాస్టల్ మేనేజ్మెంట్‌ను మంజూరీ చేయడం పట్ల సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావుకు జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జహీరాబాద్ నియోజకవర్గాన్ని మూడో కన్నుల చూస్తూ.. గజ్వేల్, సిద్దిపేటతో పాటు జహీరాబాద్‌ను మంత్రి హరీశ్‌రావు అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నారన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. డీసీఎంఎస్ చైర్మెన్ శివకుమార్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో నూతనంగా 17 డిగ్రీ కళాశాలలు మంజూరు అయితే.. అందులో జహీరాబాద్‌కు కూడా ఒకటి కేటాయించడం ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు. జహీరాబాద్ నియోజకవర్గ ప్రజలు మంత్రి హరీశ్‌రావుకు ఎల్లవేళలా అండగా ఉంటారన్నారు. ఈ సమావేశంలో సీడీసీ చైర్మెన్ ఉమాకాంత్ పాటిల్, పార్టీ మండలాధ్యక్షులు నారాయణ యాదవ్, పట్టణ అధ్యక్షులు సయ్యద్ మహిఉద్దీన్, ఆత్మ కమిటీ చైర్మన్ పెంట రెడ్డి, మాజీ చైర్మెన్ విజయ కుమార్, బాబి తదితరులు పాల్గొన్నారు.

క్షేత్ర పరిశీలనలో 'కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యాన' విద్యార్థులు



నవతెలంగాణ-జహీరాబాద్

హైదరాబాద్ రాజేంద్రనగర్‌లో గల 'కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యాన కళాశాల' చివరి సంవత్సరం విద్యార్థినులు గ్రామీణ వ్యవసాయ సంక్షేమ అనుభవ ప్రాజెక్టు పని శిక్షణా కార్యక్రమంలో భాగంగా మండలంలోని రంజోల్ రైతు వేదికను ఆదివారం సందర్శించారు. ఈ రైతు వేదికల ద్వారా రైతులకు ఏ విధమైన లాభాలు ఉన్నాయి.. అలాగే ఎటువంటి శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారనే విషయాలను వ్యవసాయ విస్తరణాధికారి ద్వారా తెలుసుకున్నారు. రైతు వేదికలో గల వ్యవసాయ గ్రంథాలయం ఔషధ మొక్కల క్షేత్రంలో వివిధ ఔషధ మొక్కలు, వాటి ఉపయోగాల గురించి తెలుసుకున్నారు. సంగారెడ్డిలోని ఫల పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సుచిత్ర ఆధ్వర్యంలో 30 మంది విద్యార్థులు అల్లం, పసుపు, ఆలుగడ్డ, కూరగాయలు, మామిడి, బొప్పాయి, అరటి, జామ, సపోటా, డ్రాగన్ ఫ్రూట్, మునక్కాడ, కొత్తిమీర, పుదీనా మొదలగు ఉద్యాన పంటలు ఎక్కువ సాగు చేసే రంజోల్ గ్రామం లో.. అలాగే 20 మం ది విద్యార్థులు హెూస్ట్ ఫార్మర్స్ వద్దకు వెళ్లి నాలుగు నెలల పాటు వారి గ్రామాల్లోనే ఉంటూ రైతులతో మమేకమై రైతు ల వ్యవసాయ పద్ధతులను తెలుసుకోనున్నారు. కళాశాల లో నేర్చుకున్న వివిధ అంశాలను రైతులకు తెలియపరచి.. రైతుల నుంచి వారు నేర్చుకుంటారు. ఈ నాలుగు నెలల కాలంలో గ్రామీణ ప్రాంతంలో గల రైతులు, వారి జీవన స్థితిగతులు వంటి వాటిపై రికార్డులు తయారు చేసి.. వారి పై అధికారులకు సబ్‌మిట్ చేస్తారు. వారికి ఫల పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు హరికాంత్, నిలీష్ ఎప్పటికప్పుడు దిశా నిర్దేశం చేస్తూ సాగు మెలకువలను తెలియచేస్తున్నారు. వ్యవసాయ విస్తరణ అధికారి ప్రదీప్ కుమార్, విద్యా ర్థినులు కీర్తన, దివ్య ఆఫ్రినా, భవాని, చైతన్య, మాధవి, నవ్య, అర్చన, భార్గవి, మహిమ,లక్ష్మీ, వెన్నెల తదితరులు పాల్గొన్నారు.

కుల వృత్తిదారులకు ప్రభుత్వం చేయూత

నవతెలంగాణ-జిన్నారం



రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమ దృష్టిలో పెట్టుకొని కుల వృత్తుల వారికి చేయూతనందిస్తోందని బీఆర్‌ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంకటేశం గౌడ్, జిన్నారం మాజీ ఎంపీటీసీ అంతిరెడ్డిగారి శ్రీనివాసరెడ్డి, జిన్నారం ఉప సర్పంచ్ నీలం సంజీవ అన్నారు. బీసీబంధు పథకంలో భాగంగా జిన్నారం మండల వ్యాప్తంగా 50 మంది పైచిలుకు లబ్ధిదారులకు లక్ష రూపాయల పథకం చెక్కులను పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్, సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ కుంచాల ప్రభాకర్‌లు అందజేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం జిన్నారంలో వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన అనగారిన వర్గాలతో పాటుగా అందరి చేయూత కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో లబ్ధిదారులు మంగలి రమేష్, మంగలి రాజు, చాకలి గణేష్, చాకలి యాదయ్య, మేదరి ప్రదీప్, దర్జీ వెంకటేష్, వడ్ల హనుమంతు చారి, వార్డ్‌మెంబర్ గోకర్ శ్రీధర్ గౌడ్, కోఆప్షన్ మెంబర్ గోపగౌని శ్రీనివాస్ గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సూపరింటెండెంట్ ఆంజనేయులను సస్పెండ్ చేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

సంఘీక సంక్షేమ గురుకుల సూపరింటెండెంట్ ఆంజనేయులు అవినీతికి పాల్పడుతున్నాడని.. ఆయన్ను వెంటనే సస్పెండ్ చేయాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు ఎం. సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక టీపీటీఎఫ్ జిల్లా కార్యాలయంలో పీడీఎస్‌యూ(ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం) డివిజన్ కమిటీ సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ.. ఉమ్మడి మెదక్ జిల్లా సాంఘీక సంక్షేమ గురుకులాల పరిస్థితి చాలా దారుణంగా మారిందన్నారు. ఆర్‌సీఓ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా పని చేస్తున్న అర్.ఆంజనేయులు ఉద్యోగస్తులు ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీలను టార్గెట్‌గా చేసి ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. సోషల్ వెల్ఫేర్ గురుకులాల్లో గత 10 పదేండ్ల నుంచి ఆయన హయాంలో ఔట్ సోర్సింగ్ నియామకాల్లో ఎలాంటి రోస్టర్ విధానం పాటించకుండా నియామకాలు జరిపి.. ఉద్యోగాలను అమ్ముకుంటూ లక్షల్లో సొమ్ము చేసుకుంటున్నారన్నారు. సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్‌లో ఆంజనేయులు గత 10ఏండ్లుగా ఒకే స్థానంలో ఎలాంటి ట్రాన్స్‌ఫర్ కాకుండా ఉన్నత అధికారులను మ్యానేజ్ చేసుకుంటూ విధులు నిర్వహిస్తున్నారన్నారు. కాబట్టి అతన్ని వెంటనే జోన్ దాటి బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే గురుకులాల సమస్యలపై పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలకు సంసిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షులు గంజి హర్షిత్, డివిజన్ నాయకులు సమీ. సిద్దేశ్వర, శ్రీకాంత్, మహమ్మద్ ఉమ్మెర్. సురేష్ ,పవన్ ,సిద్ధార్థ్, సందీప్ ,తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇండ్ల పట్టాలివ్వాలి

నవతెలంగాణ-కొండాపూర్



అర్హులైన పేదలందరికీ ఇండ్ల పట్టాలివ్వాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రాజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని సైదాపూర్ గ్రామంలో సీపీఐ(ఎం) మండల కమిటీ ఆదివారం పర్యటించి.. బాధితులతో నేరుగా మాట్లాడారు. అనంతరం రాజయ్య మాట్లాడుతూ... గ్రామంలో అర్హులైన పేదలకు ఇండ్ల పట్టాలు ఇవ్వకుండా బీఆర్‌ఎస్ నాయకులకు పట్టాలిచ్చారని మండిపడ్డారు. వందలాదిమంది పేదలు ఇండ్ల స్థలాల కోసం గ్రామపంచాయతీలో దరఖాస్తు చేసుకున్నా.. సర్పంచ్ అనుచర వర్గానికి మాత్రమే సర్టిఫికెట్లు ఇవ్వడం సరికాదన్నారు. దరఖాస్తులు చేసుకున్న వారిలో 74 మంది అర్హులని గుర్తించినా.. అందులో ఇంకా పదిమందికి కూడా సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం విడ్డూరంగా ఉన్నదన్నారు. అర్హులైన పేదలందరికీ ఇండ్ల స్థలాల సర్టిఫికెట్ వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనర్హులను జాబితా నుంచి తొలగించి పేదలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. మండలంలోని రెవెన్యూ అధికారులు రాజకీయాలకు అతీతంగా కాకుండా పరిశీలించి ఇండ్ల పట్టాలను మంజూరు చేయాలన్నారు. అర్హులైన పేదలందరికీ ఇండ్ల పట్టాలు వచ్చేవరకు సీపీఐ(ఎం) వారి పక్షాన పోరాటాన్ని నిర్వహిస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వెంటనే సర్పంచ్, రెవెన్యూ అధికారులు స్పందించి, పేదలకు ఇండ్లపట్టాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బాబురావు, వెంకయ్య, సంజీవులు, రమేష్, గ్రామ ప్రజలు పోచమ్మ, కమలమ్మ, రాజు తదితరులు పాల్గొన్నారు.

యాదవ సంఘం సంక్షేమానికి కృషి చేస్తా



నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్‌చెరు పారిశ్రామిక ప్రాంతంలో యాదవ సంఘం సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తానని నూతన యాదవ సంఘం అధ్యక్షుడు దేవయ్య యాదవ్ అన్నారు. పట్టణంలోని యాదవ సంఘం భవనంలో మాజీ కార్పొరేటర్, యాదవ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంకర్ యాదవ్ సమక్షంలో ఆదివారం జరిగిన యాదవ సంఘం సమావేశంలో దేవయ్య యాదవ్‌ను యాదవ సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా దేవయ్య యాదవ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో తనను యాదవ సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు యాద వ సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. పారిశ్రావి ుకవాడలో యాదవ సంఘం సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. ప్రతీ ఒక్క సభ్యుని కలుపుకొని పోయి సంఘం అభివృద్ధి కోసం పాటుపడతానన్నారు. యాదవుల లో ఎంతోమంది నిరుపేదలు ఉన్నారో.. వారందరి అభ్యున్నతి కోసం కృషి చేస్తానన్నారు. అందరూ కలిసి కట్టుగా హక్కులను కాపాడుకుందామని పిలుపునిచ్చారు. కార్పొరేటర్ కుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు, కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

చినుకు పడితే చిత్తడే

ఆర్అండ్‌బీ అధికారులకు పట్టదే?

- అండూర్ రోడ్డుతో అవస్థలు



నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని అండూర్ రోడ్డు చిన్నపాటి వర్షం పడినా చిత్తడిగా, గుంతలమయంగా మారుతుండడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గుంతల్లో నీరు నిండి ఉండడం, మరోపక్క కంకర తేలి ఉండడంతో ప్రయాణం ప్రమాదరకంగా మారుతున్నదని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిన్నారం నుంచి సంగారెడ్డి ప్రాంతానికి వెళ్లేందుకు అండూర్ రోడ్డు గూండా ప్రతినిత్యం అనేక మంది ప్రయాణిస్తుంటారు. అయితే ఈ ప్రమాకరంగా మారిన రోడ్లపై ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సిన దుస్థితి నెలకొన్నదని వాపోతున్నారు. ఏండ్లుగా ఈ సమస్యతో సతమతమవుతున్నా.. పట్టించుకునే నాథుడే కరువయ్యాడని మండిపడ్డారు. ఇప్పటికైనా ఆర్అండ్‌బీ అధికారులు స్పందించి పరిష్కరించాలని కోరుతున్నారు.

ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లోకి భారీ చేరికలు



నవతెలంగాణ-పుల్కల్

ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ సమక్షంలో పుల్కల్ మండల పరిధిలోని మంతురు గ్రామానికి చెందిన 30 మంది యువకులు, ఆయా పార్టీల నాయకులు బీఆర్‌ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. అందోల్‌లోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం వారికి బీఆర్‌ఎస్ కండువా కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు చూసి బీఆర్‌ఎస్‌లో చేరుతుండడం సంతోషదాయకమన్నారు. చేరిన ప్రతీ కార్యకర్తకు ఎలాంటి లోటుపాట్లు రాకుండా తాను వెన్నంటే ఉంటానన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తామన్నారు. రాబోయే ఎన్నికల్లో తమను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పుల్కల్ మండలాధ్యక్షులు మాచర్ల విజయ్ కుమార్, ఉపాధ్యక్షులు బేగరి విష్ణయ్య, రాయపాడు గ్రామాధ్యక్షులు తలారి రాజు, ఆయా గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలివ్వాలి

- మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం.యాదగిరి



నవతెలంగాణ-సంగారెడ్డి

పెరిగిన ధరలకు అనుగుణంగా కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం రూ.26000 ఇవ్వాలని మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం.యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వాసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల జనరల్ బాడీ సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు అమలు కావడం లేదన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వారికి రూ.26 వేలు అమలు చేయాలన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్ సదుపాయాల్లేక అనేకమంది కార్మికులు ఇబ్బంది పడుతున్నారన్నారు. పేరు గొప్ప ఊరు దిబ్బలా సంగారెడ్డి హాస్పిటల్ తయారయిందన్నారు. వారికి కనీస వేతనం రూ.15600 ఇవ్వాలని ఉత్తర్వులు వచ్చినప్పటికీ.. నేటికీ అమలు కావడం లేదన్నారు. అయినా కార్మికుల సంక్షేమ కోసం ప్రభుత్వాసుపత్రి అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడం చాలా దారుణమన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు పెరిగిన వేతనం అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాంట్రాక్ట్ కార్మికులను ఐక్యం చేసి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు యాద గిరి, కిరణ్, మరియమ్మ, శోభ, రమాదేవి, అలీమా, యాదగిరి, నర్సింలు, వినయ్‌కుమార్, శ్రీకాంత్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

సొంత నిధులతో రోడ్డుకు మరమ్మతులు



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

ఇటీవల కురిసిన వర్షాలకు బొల్లారం మున్సిపాల్టీ పరిధిలోని ఐడీఏ బస్తీలో రోడ్లన్నీ పూర్తిగా గుంతలుగా మారి ధ్వంసమయ్యాయి. ఐడిఏ చౌరస్తా నుంచి ఎచ్‌పి పెట్రోల్ బంక్ వరకు రోడ్డు మార్గంలో ప్రయాణం నరకప్రాయంగా మారింది. ఈ రోడ్లు బాగు చేయాలని మున్సిపల్ అధికారులకు స్థానికులు ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేకపోయింది. దీంతో స్థానిక ఆటో యూనియన్ సభ్యులు, విద్యార్థులు కలిసి ఈ సమస్యను బీఆర్‌టీయూ రాష్ట్ర నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి, స్థానిక బీఆర్‌ఎస్ నాయకుడు పరుశురాం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో వారు వెంటనే స్పందించి.. సొంత నిధులతో టిప్పర్ లోడ్ మట్టి తెప్పించి జె.సి.బి సాయంతో రోడ్డుపై మరమ్మత్తులు చేయిం చారు. రవాణా సమస్యను పరిష్కరించిన నాయకులు వరప్రసాద్ రెడ్డికి, పరుశురాంకి, ఆటో యూనియన్ నాయకులు, విద్యార్థులు, కాలనీ వాసులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల్లో ఎల్లప్పుడు ముందుండి, ప్రత్యేక చొరవ చూపిస్తూ, ఉత్సహంగా పాల్గొంటూ, ప్రజల సమస్యను పరిష్కారవం ఎంత్యే విధంగా కృషి చేస్తున్న ఆటో యూనియన్ నాయకులని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చంద్రయ్య, స్థానిక నాయకులు చక్రపాణి, వెంకటయ్య, ఆటో యూనియన్ నాయకులు నాగిరెడ్డి, జంగిరెడ్డి, సురేష్, మంచిందెర్‌రెడ్డి, కృష్ణ, మహేష్, విద్యార్థులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సహకారంతోనే గ్రామాలభివృద్ధి

- ఎంపీపీ అధ్యక్షులు నర్సింలు, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి
- సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం



నవతెలంగాణ-హత్నూర

ఎమ్మెల్యే మదన్‌రెడ్డి కృషితోనే నియోజకవర్గంలోని గ్రామాలన్నీ అభివృద్ధి చెందాయని ఎంపీపీ అధ్యక్షులు వావిలాల నర్సింలు, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు. మండల కేంద్రమైన హత్నూర గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ వీరస్వామి గౌడ్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే మదన్ రెడ్డి చిత్రపటాలకు ఆదివారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇప్పటికే హత్నూర గ్రామ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో నాలుగున్నర కోట్లను మంజూరు చేయించారన్నారు. హత్నూర గ్రామానికి డివైడర్ రోడ్డు నిర్మాణం కోసం రూ.8 కోట్లను మంజూరు చేయించారన్నారు. గ్రామాలభివృద్ధికి రూ.50 లక్షలు, ముస్లిం మైనార్టీల కబ్రిస్తాన్ ప్రహరీ గోడ కోసం ఇప్పటికే రూ.26 లక్షలు మం జూరు చేయగా అదనంగా రూ.10 లక్షలు ఎమ్మెల్యే మదన్ రెడ్డి కృషితో ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. మారు మూల గ్రామాలను సైతం ఎమ్మెల్యే ప్రణాళిక బద్ధంగా అభి వృద్ధి చేస్తున్నారన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసే గ్రామాల అభివృద్ధికి కృషి చేయాల న్నారు. అనంతరం గ్రామపంచాయతీ ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో సర్పంచ్ వీరస్వామి గౌడ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేష్, వార్డు సభ్యులు నర్సింలు, శ్రీకాంత్, మాజీ సర్పంచ్ కిష్టయ్య, మాజీ జెడ్పీటీసీ ఆశయ్య, యువత మండలాధ్యక్షులు కిషోర్, నాయకులు పెంటేష్, శారుల్ల, పాషా, వాజిద్, రవికుమార్, రాములు, వెంకటేష్‌గౌడ్, దుర్గంగౌడ్, కృష్ణ,ధనుంజయ,శంకర్, నర్సింలు పాల్గొన్నారు.

జిన్నారంలో ఎన్ఎంఆర్ సేన ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంలో నీలం మధు ముదిరాజ్(ఎన్ఎంఆర్) యువసేన ఆత్మీయ సమ్మేళనాన్ని స్థానిక ఎస్ఎస్ఆర్ గార్డెన్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో పలు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. పటాన్‌చెరు నియోజకవర్గం నుంచి నీలం మధుకు టికెట్ కేటాయిం చాలని, ఆయన గెలుపు కోసం కృషి చేస్తామంటూ ఎన్ఎంఆర్ యువసేన ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. విజయానికి ఎలా కృషి చేయాలనే దానిపై ఒక ప్రత్యేక ప్రణాళికను బూత్ స్థాయి నుంచి రూపొం దించనున్నట్లు ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు ప్రకటించారు ప్రకటించారు. అనేక సేవా కార్యక్రమాలతో ఎన్ఎంఆర్ యువసేన నీలం మధు ముదిరాజ్ యువతకు ఆదర్శమంటూ యువత పలు తీర్మానాలను ప్రవేశపెట్టారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో మరిన్ని సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించినట్లు ఈ ఆత్మీయ సమ్మేళనంలో ఎన్ఎంఆర్ శ్రేణులు నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మండల ఎన్ఎంఆర్ నాయకులు సుంకరబోయిన మహేష్, నారబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నవ తెలంగాణ-నిజాంపేట



మండల కేంద్రంలో ఆదివారం ఎరుకల (ఏకలవ్య) మండల అధ్యక్షులు కోనేరు శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరుకల జాతిని సీఎం కేసీఆర్ గుర్తించి సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే కుర్ర సత్యనారాయణకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చినందుకు. అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న ఎరుకల జాతి సంక్షేమానికి రూ.60 కోట్ల నిధులు కేటాయించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ పాలాభిషేకం నిర్వహించామన్నారు. రానున్న ఎన్నికలలో స్థానిక ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డికి ఏకగ్రీవ మద్దతు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎరుకల మండల ఉపాధ్యక్షులు వెంకటేష్, నందిగామ ఏల్లయ్య, సాయిచరణ్, ప్రధాన కార్యదర్శి రమేష్, రాజు, నవీన్, నార్లపూర్ యాదగిరి, పర్శరాములు, శ్రీకాంత్, సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ఎమ్మెల్యే మదన్ రెడ్డి లక్ష్యం

ఆత్మ కమిటీ డైరెక్టర్ ఆంజనేయులు

నవతెలంగాణ-కొల్చారం



ప్రజా సమస్యలపై సానుకూలతకు నిదర్శనం నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి అని కౌడిపల్లి డివిజన్ ఆత్మ కమిటీ డైరెక్టర్ తుక్కాపూర్ ఆంజనేయులు అన్నారు. ఆదివారం ఆయన తుక్కాపూర్ గ్రామస్తులతో కలిసి ఎమ్మెల్యే మదన్ రెడ్డిని కలిసి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుక్కాపూర్ గ్రామానికి చెందిన అర్హులైన లబ్ధిదారులకు గృహలక్ష్మి పథకంలో భాగంగా ఇండ్లు మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు. ఈ మేరకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే అర్హులైన లబ్ధిదారులకు తప్పకుండా మంజూరు చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సత్యమ్మ, అంజయ్య, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మల్లయ్య, వార్డు సభ్యులు సత్యయ్య, ఎలుక చంద్రయ్య, మల్లయ్య, పిఏసీఎస్ డైరెక్టర్ గంగయ్య, నాయకులు పశుపతి, కృష్ణ, లక్మయ్య, మధు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే, మహిళా కమిషన్ చైర్ పర్సన్‌ను కలిసిన రేషన్ డీలర్లు







నవతెలంగాణ-నర్సాపూర్

రాష్ట్ర ప్రభుత్వం రేషన్ డీలర్ల కమిషన్ పెంచినందుకు రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీత లక్ష్మారెడ్డిని ఎమ్మెల్యే మదన్ రెడ్డిని రేషన్ డీలర్లు కలిసి శాలువాలతో సన్మానించారు. నర్సాపూర్ పట్టణంలోని సునీతాలక్ష్మారెడ్డి నివాసంలో, ఎమ్మెల్యే మదన్ రెడ్డిని హైదరాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షులు ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీత రెడ్డి, ఎమ్మెల్యే మదన్ రెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. రేషన్ డీలర్ల సంక్షేమన్ని దృష్టిలో పెట్టుకొని డబుల్ కమిషన్ ను ప్రభుత్వం పెంచిందన్నారు. ఈ కార్యక్రమంలో కొల్చారం మండల అధ్యక్షులు ప్రభాకర్, శివంపేట మండల అధ్యక్షుడు పాపయ్య చారి, నర్సాపూర్ మండల అధ్యక్షుడు నర్సింలు, కౌడిపల్లి మండల అధ్యక్షులు శంకరయ్య, చిలిపిచెడ్ మండల అధ్యక్షుడు అంతాగౌడ్, హత్నూర మండల అధ్యక్షుడు మల్లేశంతో పాటు రేషన్ డీలర్ల సంఘం నాయకులు నాయకులు పెంటా గౌడ్, చిన్న నరసింహులు, సుధాకర్, ధనరాజ్, సిద్ది రాములు,, రవి గౌడ్, నియోజకవర్గంలోని డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కొల్చారం

మండల రేషన్ డీలర్లు ఆదివారం నరసాపురం ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా డీలర్లు మాట్లాడుతూ ఇటీవల తెలంగాణ ప్రభుత్వం చాలీచాలని కమిషన్లతో గత కొంతకాలంగా పనిచేస్తున్న విషయాన్ని గమనించిన సీఎం కేసీఆర్ మానవతా దృక్పథంతో తమకు కమిషన్లను పెంచుతూ ప్రకటన చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. రేషన్ డీలర్ల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తున్న ప్రభుత్వానికి రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం మెదక్ జిల్లా అధ్యక్షులు నిజాంపురం ప్రభాకర్ గుప్తా, ఉపాధ్యక్షులు సాయిని సిద్దిరాములు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ధన్ రాజ్, ఏగొండ, బాల్ రాజు, స్వామి, రాంచదర్ రెడ్డి, దుర్గయ్య శ్రీనివాస్, వెంకన్న, లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయం

పీసీసీ సభ్యులు కే శ్రీనివాస్



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే విజయమని టీపీసీసీ సభ్యులు కే శ్రీనివాస్ అన్నారు. ఆదివారం పెద్ద శంకరంపేటలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ రైతులను, నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్రాలలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు సాయిలు పటేల్, నారాయణఖేడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాహిర్ అలి, నారాయణఖేడ్ నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయిలు, నారాయణఖేడ్ నియోజకవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షులు నెహ్రూ నాయక్, కొండల్ రెడ్డి, పెద్ద శంకరపేట పట్టణ అధ్యక్షులు గంగి రెడ్డి, పెద్ద శంకరంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జైపాల్ గౌడ్, నారాయణఖేడ్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివ కుమార్, భాను గౌడ్, పెద్దశంకరంపేట మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ విజయ్, మాజీ సర్పంచ్ రవీందర్, బాబర్, మహిపాల్ గౌడ్, నవీన్, యూసఫ్, తరుణ్, కొత్తపేట గ్రామ అధ్యక్షులు సాయిలు, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



నవతెలంగాణ-చేగుంట

ఆపదలో ఉన్న ప్రతి బీఆర్ఎస్ కార్యకర్తను ఆదుకుంటామని ప్రజాహిత ఫౌండేషన్ వ్యవస్థాపకులు, దుబ్బాక నియోజకవర్గ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మామిడి మోహన్ రెడ్డి అన్నారు. చేగుంట మండలంలోని పులిమామిడి కిస్టాపూర్, చిట్టోజ్ పల్లి, అనంతసాగర్ గ్రామాలలో ఆదివారం సుడిగాలి పర్యటన చేసి బాధిత కుటుంబాలను పరామర్శించారు. కొద్దిరోజుల క్రితం మరణించిన మాందాపూర్ స్వామి, మాదాపూర్ రామస్వామి, కురుమ గంగయ్య, బీరయ్య భార్య శమవ్వ, అక్కల సత్తయ్య వెంకట్ శివకుమార్ కుటుంబాలను పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి నిరుపేద కుటుంబాన్ని ఆదుకుంటానని వారికి అండగా ప్రభుత్వం నుంచి అన్ని సహాయ సహకారాలు అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కమ్మరీ శ్రీనివాస్, ఆత్మ కమిటీ డైరెక్టర్ వంగ సుదర్శన్, దౌల్తాబాద్ మండల యూత్ అధ్యక్షులు అందే చింటూ, నాయకులు ఉషన్న గల స్వామి, మురళి గౌడ్, కిష్టాపూర్ గ్రామ పార్టీ అధ్యక్షులు బాబు, చిటోజు పల్లి ఉప సర్పంచ్ పరశురాములు, యాదగిరి ,స్వామి ,పరశురాం, దుర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.

....

7

ఖబర్దార్ బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ రావు

ప్రజాహిత ఫౌండేషన్ అధినేత మామిడి మోహన్ రెడ్డి

నవతెలంగాణ-చేగుంట



తమ బీఆర్ఎస్ కార్యకర్తల జోలికి వస్తే ఊరుకునేది లేదని, పెంచి పోషిస్తున్న బీజేపీ గుండాలను అదుపులో పెట్టుకోవాలని ప్రజాహిత ఫౌండేషన్ అధినేత, దుబ్బాక నియోజకవర్గం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మామిడి మోహన్ రెడ్డి హెచ్చరించారు. చేగుంట పట్టణ కేంద్రంలో ఆదివారం పర్యటించారు. అనంతరం సీనియర్ పాత్రికేయులు గాండ్ల చలపతి అనారోగ్యంతో ఎస్ ఆర్ కె ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిసి ఆయనను పరామర్శించారు. డాక్టర్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్బర్ పేట(భూంపల్లి) మండలం రుద్రారం గ్రామంలో చిన్న ప్రోగ్రాంలో బీఆర్ఎస్ కార్యకర్తలు అభివృద్ధి విషయంలో మాట్లాడుతుండగా, బీజేపీ రఘునందన్ రావు గుండాలు రౌడీల్లా వ్యవహరిస్తూ బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడికి పాల్పడడం సరైంది కాదన్నారు. తమ కార్యకర్తల జోలికి వస్తే రఘునందన్ రావు నీ గుండాలను, నీ రౌడీలను దుబ్బాక ప్రజలు తన్ని తరిమే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు. మాయ మాటలు, కల్లబొల్లి మాటలు, చెప్పి ఎమ్మెల్యే అయ్యావని, నీ ఆటలు సాగవన్నారు. రెండున్నర సంవత్సరాల కాలంలో నీవు ఒరగబెట్టిందేమీ లేదన్నారు. తాము చేసిన అభివృద్ధికి ఫోటోలకు ఫోజులు ఇవ్వడం మానుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కమ్మరి శ్రీనివాస్, దౌల్తాబాద్ మండల యువత అధ్యక్షులు అందే చింటూ, ఆత్మ కమిటీ డైరెక్టర్ వంగ సుదర్శన్, నాయకులు మురళి గౌడ్, ఉషన్న గల స్వామి, తదితరులు పాల్గొన్నారు.

నేటి ప్రజావాణి రద్దు

జిల్లా కలెక్టర్ రాజర్షి షా

నవతెలంగాణ-మెదక్ : మెదక్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ప్రాంగణంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఈ నెల 14న కొన్ని అనివార్య కారణాల వల్ల రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. ప్రతి సోమ వారం జరిగే ప్రజావాణి కార్యక్రమానికి దూరప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో తమ సమస్యల పరిస్కారం కోసం వస్తుంటారని, అనివార్య కారణాల వలన ఈ వారం ప్రజావాణి రద్దయిందని, ప్రజలు వచ్చి ఇబ్బందులు పడవద్దన్నారు.

మృతుల కుటుంబానికి బియ్యం అందజేత



నవతెలంగాణ-జగదేవపూర్ : జగదేవపూర్ మండల పరిధిలోని మందపూర్ గ్రామానికి చెందిన లింగాల బాలమ్మ (80) కొద్ది రోజుల క్రితం మృతి చెందారు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ భిక్షపతి, ఉపసర్పంచ్ ముత్యం లు వారి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం వారి కుటుంబానికి సర్పంచ్ భిక్షపతి రూ.2 వేలు, అలాగే ఉపసర్పంచ్ ముత్యం 50 కిలోల సన్న బియ్యం అందించారు. అలాగే మృతురాలి కుటుంబాన్ని ఫ్రెండ్స్ గ్రూప్ సంఘం సభ్యులు పరామర్శించి 4 సంచులు సన్న బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కులం పెద్ద మనిషి నర్రా నర్సింలు, కొలకాడీ లింగాల కనకయ్య, గ్రామ ప్రజలు లింగాల , గణేష్ రాజు, కనకయ్య, నర్సిములు, సుభాష్, అంజయ్య సురేష్, పెద్ద రాజు, రాములు, సాయిలు, ఫ్రెండ్స్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చేబర్తిలో పోలీసుల కనువిప్పు కళాజాత

నవతెలంగాణ-మర్కుక్



గ్రామాలలో గుట్కా గంజాయి వంటి మత్తు పదార్థాలు అమ్మతే చర్యలు తప్పవని మర్కుక్ ఎస్ఐ శంకర్ అన్నారు. సోమవారం రాత్రి మండల పరిధిలోని చేబర్తి గ్రామంలో సిద్దిపేట పోలీసు కమిషనర్ ఆధ్వర్యంలో కనువిప్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నచిన్న ఆస్తి తగాదాలకు పోయి ప్రాణాలు తీసుకోవద్దని, ఆలోచించకుండా క్షణికావేశంలో చేసే పొరపాట్లు మనిషి జీవితాన్ని మొత్తాన్ని మార్చేస్తాయని తెలిపారు. ఏదైనా సమస్య ఉంటే గ్రామ పెద్దలతో మాట్లాడుకుని పరిష్కరించుకోవాలన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపే వ్యక్తులు తమవిధిగా హెల్మెట్ ధరించాలన్నారు. గ్రామాలలో ఎవరైనా అనుమానస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామాలలో ఎవరైనా గంజాయి అక్రమంగా కలిగి ఉన్నా, ఇతరులకు అమ్ముతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే డయల్ 100, లేదా సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 83339 98699 సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యం ఉంచుతామని, నగదు పారితోషికం ఇస్తామన్నారు. వాట్సప్ లలో అనుమానాస్పదంగా వచ్చే బ్లూ కలర్ మెసేజ్లను క్లిక్ చేయకూడదు సైబర్ నేరం జరిగిన వెంటనే %చీజక్ష్మా%. పోర్టల్ (%షషష.ఏఎవతీఏతీఙఎవ.ప్రశీజ.ఙఅ%) లో ఫిర్యాదు చేయడం బాధితులకు ఉన్న ఒకే ఒక గొప్ప ఆయుధం. టోల్ ఫ్రీ నెంబర్లు 1930, డయల్ 100, 112 లకు కాల్ చేయండని,తదితర అంశాల పై ఎల్ఈడి స్క్రీన్ వీడియో , ఆడియో ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎర్రబాగు ఆశోక్, ఉపసర్పంచ్ గుర్రాల స్వామి, రైతు బంధు సమితి అధ్యక్షులు జాలని బాలనర్సయ్య,ఆత్మకమిటి డైరెక్టర్ బబ్బూరి రాములు గౌడ్, పోలీసు కళాబృందం సభ్యులు బాల్ నర్స్, రాజు, రవీందర్, తిరుమల్, ప్రజా ప్రతినిధులు, పోలీసులు మల్లేషం, గ్రామస్థులు, తదితరులున్నారు.

యాదవులు అన్ని రంగాలలో రాణించాలి

నవతెలంగాణ-మర్కుక్



యాదవులు విద్య, ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా రాణించాలని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గొర్లకాపరుల ఉమ్మడి మెదక్ జిల్లాధ్యక్షులు పోచబోయిన శ్రీహరి యాదవ్, జిల్లా అధ్యక్షులు మామిడ్ల ఐలయ్య యాదవ్, మర్కుక్ జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఎర్రవల్లి సామూహిక ఫంక్షన్ హాల్‌లో అఖిల భారత యాదవ మహాసభ మర్కుక్ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అఖిల భారత యాదవ మహాసభ మర్కుక్ మండలాధ్యక్షులుగా గడ్డం ప్రవీణ్ యాదవ్, ఉపాధ్యక్షులుగా వనం సంతోష్ యాదవ్, ప్రధాన కార్యదర్శులుగా నీరతగంటి కనకరాజు, వనం అంజనేయులు, ప్రచార కార్యదర్శి ఎల్క మల్లేష్ యాదవ్, కోశాధికారి చంద వెంకటేష్, కార్యవర్గ సభ్యులుగా కృష్ణ యాదవ్, వెంకటేష్ యాదవ్,కనకసేన, యూత్ అధ్యక్షులుగా నర్సింలు యాదవ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం జిల్లా ప్రదాన కార్యదర్శి పత్తి వెంకటేష్ యాదవ్, కుచారం రవీందర్ యాదవ్,యూత్ జిల్లాధ్యక్షులు రాము యాదవ్,మర్కుక్ ఎంపీటీసి ఫోరం మర్కుక్ మండలాధ్యక్షులు రాజబోయిన కృష్ణ యాదవ్,గంగాపూర్ యూసుఫ్ ఖాన్ పల్లి సర్పంచ్ గడ్డం ప్రసాద్ తో కలసి నూతన మండల కమిటీతో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా వారు యాదవుల అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞా చేశారు. ఈ కార్యక్రమంలో కొండపాక మండలాధ్యక్షులు నూనె కుమార్ యాదవ్, కోట్యాల మాజీ సర్పంచ్ మల్లేష్ యాదవ్, ములుగు మండల యాదవ సంఘం ఉపాధ్యాక్షులు మారబోయిన బాబుయాదవ్,సలేంద్ర శ్రీశైలం యాదవ్, సీనియర్ నాయకులు సర్పంచులు గణేష్, నాయకులు కొమ్మురయ్య యాదవ్, అక్కారం రాజుయాదవ్,బాబుయాదవ్,నరేష్ యాదవ్ తదితరులున్నారు.

కృష్ణయాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు

నవతెలంగాణ-మర్కుక్



ఎంపీటీసీల ఫోరం మర్కుక్ మండలాధ్యక్షులు రాజ బోయిన కృష్ణ యాదవ్ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఆయన జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కరుణాకర్ రెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి బాబు యాదవ్, బీఆర్ఎస్ బీసీ సెల్ మండలాధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్ లు కృష్ణ యాదవ్ ను శాలువాతో సన్మానించి, కేక్ కట్ చేసి,జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాశిరెడ్డిపల్లి సర్పంచ్ అప్పాల స్వరూప మల్లేష్, ఆత్మ కమిటీ డైరెక్టర్ యావగారి సంతోష్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు అజయ్ రెడ్డి, సాయిని మహేష్, మహేష్ యాదవ్,సంతోష్ యాదవ్,మొర్సు శ్రీనివాస్ రెడ్డి, మొర్సు కరుణాకర్ రెడ్డి,నవీన్,రాజు,ప్రవీణ్ రెడ్డి, రాజు,పెంటయ్య,తదితరులున్నారు.

లింగం కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ మిరుదొడ్డి



ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కోరే లింగం కుటుంబాన్ని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి ఆదేశాల మేరకు మిరుదొడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షులు మద్దెల రాజేశం 50 కిలోల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో మండల ఉపధ్యక్షులు ఎండీ అర్షద్ సెక్రటరీ పూధురీ మహేశ్ గ్రామ అధ్యక్షులు రత్న రెడ్డి ఉపధ్యక్షులు ఎండి జహంగీర్, శ్రీనివాస్ రాయనర్సు, నవాజ్(సోషల్ మీడియ), బాలు రాజు, కొండల్ రెడ్డి, కనుకయ్య, రాములు, చింతమడక స్వామి, నాగరాజు, కనుకరాజునేరెళ్ల కిష్టయ్య, ధర్మారం రాజు తదితరులు పాల్గొనరు.

ప్రజా సమస్యలపై గ్రామాలలో సీపీఐ పర్యటన

నవ తెలంగాణ హుస్నాబాద్ రూరల్



గ్రామాలలోని ప్రజా సమస్యలపై ఆదివారం సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పర్యటించారు. హుస్నాబాద్ మండలం లోని పందిళ్ళ, పొట్లపల్లి, బంజేరు పల్లి, కూచనపల్లి దేవేంద్ర నగర్ గ్రామాల్లో పర్యటించి, గ్రామాలలో సిపిఐ జెండాను ఎగరవేశారు. గ్రామాలలోని పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం ముందుండి పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మందపవన్, గడిపె మల్లేష్, కొయ్యడ కొమురయ్య, జాగిరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలకు న్యాయం జరగాలి

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్



నిజమైన కార్యకర్తలు పార్టీ బలోపేతానికి పనిచేస్తారని పిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు, పిసిసి మెంబెర్ మాదాడి జశ్వంత్ రెడ్డిలు అన్నారు. శనివారం గజ్వేల్ కాంగ్రెస్ నాయకులతో కాంగ్రెస్ సీఎల్పీ నేత భట్టి విక్రమార్కను కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్‌లో గత పది సంవత్సరాలుగా పార్టీ కోసం కష్టపడుతున్న కార్యకర్తలకు డిసిసి అధ్యక్షుడు నర్సారెడ్డి అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం గురించి పార్టీ హైకమాండ్ దృష్టికి తీసుకువెళ్లడం వల్ల కక్ష కట్టుకొని పార్టీ శ్రేణులపై తన అనుచరులతో దాడి చేశారన్నారు. ఈ దుర్మార్గమైన చర్యకు పాల్పడ్డారని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు ఘటనలో బండారు శ్రీకాంత్ రావు, మాదాడి జెశ్వంత్ రెడ్డి, కప్పర భాను ప్రకాష్ రావు, కడపాల కృష్ణ రెడ్డి, రాచకొండ ప్రశాంత్ లు దాడిలో గాయపడ్డారన్నారు. ఈ విషయంపై బండారు శ్రీకాంత్ రావు గజ్వేల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసారన్నారు. అనంతరం నర్సారెడ్డి వర్గం పోలీస్ స్టేషన్ కు వెళ్లి దాడి చేసిందిగాక అక్రమంగా కేసు పెట్టడం జరిగిందన్నారు. ఈ విషయాన్ని సీఎల్పీ నాయకులు శ్రీ బట్టి విక్రమార్కకు తెలియజేస్తూ నర్సారెడిని వెంటనే డిసిసి పదవిలో నుండి సస్పెండ్ చేసి, క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు తమ్మలి శ్రీనివాస్, శ్రీధర్ రెడ్డి, తిగుల్ సర్పంచ్ భాను ప్రకాష్ రావు, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కృష్ణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బునారి రాజూ, దేవేందర్, నాగరాజు, భాను తదితరులు ఉన్నారు.

బండ మైలారంలో మొదలైన ఆత్మగౌరవ యాత్ర

నవతెలంగాణ ములుగు



మండల పరిధిలోని బండ మైలారం గ్రామంలో ఆదివారం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో ఆత్మగౌరవ యాత్ర నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధిని వివరించారు.నర్సారెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ మొదట గెలిచిన తర్వాత ప్రతి ఒక్క గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లులు కట్టిస్తానని హామీ ఇచ్చారు ఇంటికి 5 లక్షల రూపాయలు ఇస్తానన్నారు మరి ఇప్పుడు 3 లక్షల రూపాయలు ఇస్తానని అబద్దాలు చెప్పడమే తప్ప అభివృద్ధి చేసింది లేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఇల్లు నిర్మించుకోవడానికి 5 లక్షల రూపాయలు ఇస్తామన్నారు 4000 రూపాయల పెన్షన్ ఇంట్లో ఎంత మంది ఉంటే అంత మందికి ఇస్తామని నర్సారెడ్డి అన్నారు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తామన్నారు కర్ణాటకలో ఇస్తున్న ప్రకారం తెలంగాణలో కూడా ఇస్తామని ఆయన అన్నారు రైతు రుణమాఫీ రెండు లక్షల రూపాయలు ఒకేసారి చేసి రైతులందరినీ ఆదుకుంటామని ఆయన అన్నారు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆంక్ష రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు గంగిశెట్టి శ్రీనివాస్ గుప్తా , సత్యనారాయణ గౌడ్ , వెంకట్ గౌడ్ ,నర్సాపూర్ సర్పంచ్ మల్లేశ్ యాదవ్ , కరుణాకర్ గౌడ్ ,గణేశ్ యాదవ్, విభూషణరావు ములుగు మనోహరాబాద్ తూప్రాన్ మండలం నాయకులు పాల్గొన్నారు

పార్టీకి కట్టుబడి పని చేస్తా

నవ తెలంగాణ మిరుదొడ్డి



ముఖ్యమంత్రి కేసీఆర్ అవకాశమిస్తే దుబ్బాక నియోజకవర్గం మరింత అభివృద్ధి చేస్తానని టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మామిడి మోహన్‌రెడ్డి ఆదివారం నవ తెలంగాణతో ఆయన మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థ పేరుతో పార్టీ కార్యక్రమాలతో పాటు పేదలకు ఎన్నో ఆర్థిక సాయం అందిస్తున్నాని తెలిపారు. వాడవాడలో తిరుగుతూ అభివృద్ధి కార్యక్రమాలతో ప్రచారం నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చెప్పడంతో పాటు పేద ప్రజలకు ఆర్థిక సహాయాలు చేస్తూ కార్యకర్తలకు అండగా ఉంటానని అన్నారు. దుబ్బాక నియోజకవర్గం లోని దుబ్బాక మిరుదొడ్డి రాయపోల్ తొగుట చేగుంట నార్సింగ్‌తో పాటు అన్ని మండలాల్లో తిరుగుతూ కార్యకర్తలతో పాటు పేద ప్రజలకు ముఖ్యమంత్రి మరియు మంత్రి హరీష్ రావు ఆధ్వర్యంలో నిరుపేదలకు అండగా ఉంటానని చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి హరీశ్‌రావుల సహకారం ఉంటే దుబ్బాకలో పార్టీ అభివృద్ధి పథంలో నిలిచేందుకు ముందు ఉంటానని తెలిపారు.

అఖిల భారత యాదవ మహాసభ మండల కమిటీల ఎన్నిక

నవ తెలంగాణ మర్కూక్

మర్కుక్ మండలం ఎర్రవల్లి ప్రభుత్వ ఫంక్షన్ హాల్‌లో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు మామిండ్ల ఐలయ్య యాదవ్ అధ్యక్షతన ఆదివారం యాదవ జడ్పిటిసిలు మంగమ్మ రామచంద్రం యాదవ్ బాలమల్లు యాదవ్ ల ఆధ్వర్యంలో జరిగిన అఖిల భారత యాదవ మహాసభ మర్కుక్ మరియు జగదేవ్పూర్ మండలాల నూతన కమిటీలను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథి పోచబోయిన శ్రీహరి యాదవ్ గారు మాట్లాడుతూ యాదవులమంతా ఐక్యంగా ఉండి అధికారంలో వాటా సాధించుకోవడానికి యాదవులంతా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. త్వరలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో జనాభా నిష్పత్తి ప్రకారం 22%ఎశ్రీఖ% టికెట్లు దక్కించుకునేలా అన్ని రాజకీయ పార్టీలపై ఒత్తిడి పెంచాలని, జనగణన చేపట్టి అందులో కుల గణన చేర్చాలని,ఆగష్టు 25న బీపీ మండల్ 105వ జయంతి సందర్భంగా జరుపతలపెట్టిన యాదవ యుద్ధభేరి సభ కు సిద్ధమై పెద్దఎత్తున భాగస్వామ్యం కావాలని, మండల్ కమీషన్ సిఫారసులను యాదాతదంగా అమలుజరిగే వరకు ఐక్యఉద్యమాలకు సన్నద్ధం కావాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నూనె కుమార్ యాదవ్, జిల్లా కార్యదర్శులు, పత్తి వెంకటేష్ యాదవ్, రాజబోయిన పర్శరాములుయాదవ్,కూచారం రవీందర్ యాదవ్,గజ్వేల్ మండలం అధ్యక్షులు కొనమైన కన్నా యాదవ్, ములుగు యాంజాల ఐలయ్య యాదవ్, యువత అధ్యక్షులు బొల్లు రాము యాదవ్, ఎంపీటీసీ లు రాజబోయిన కృష్ణ యాదవ్, కాశమైన మహేష్ యాదవ్, సర్పంచ్ లు గడ్డం ప్రసాద్, మాజీ సర్పంచ్ లు, వనం మల్లేష్ యాదవ్, గణపురం గణేష్యాదవ్, వనం సత్తయ్య యాదవ్,అక్కారం రాజు యాదవ్, ఉపసర్పంచ్, భూకల శ్రీశైలం యాదవ్,బొల్లు బాలనర్సయ్య యాదవ్,బింగి శ్రీశైలం యాదవ్, సలెంద్రి శ్రీశైలం యాదవ్, పత్తి పరమేష్ యాదవ్, దేవులపల్లి నాగరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మర్కుక్, మరియు జగదేవపూర్ మండలాల నూతన కార్యవర్గాలను ఎన్నుకొని అధ్యక్షుల చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు

మహిళలను శక్తివంతంగా తీర్చి దిద్దుతాం

టీపీసీసీ అధికార ప్రతినిధి కత్తి కార్తీక గౌడ్

నవతెలంగాణ-నార్సింగి



కాంగ్రెస్ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా మహిళల ఎదుగుదల కోసం "శక్తి సూపర్ షి" కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందని టీపీసీసీ అధికార ప్రతినిది, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. 77వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మహిళల చేత తిరంగా జెండాను ఎగరవేయాలన్నారు. "శక్తి సూపర్ షీ" అనేది కాంగ్రెస్ పార్టీతో దేశవ్యాప్త అనుబంధాన్ని, మహిళల నిశ్చిత అభిప్రాయం నిర్మించడమన్నారు. స్త్రీలను బలోపేతం చేయడమే ఇండియన్ యూత్ కాంగ్రెస్ లక్ష్యమన్నారు. మహిళల నాయకత్వ లక్షణాలను ప్రోత్సహించాలన్నారు. ఆది నుంచి భారత జాతీయ కాంగ్రెస్ మహిళా సమానత్వం, దేశ నిర్మాణంలో భాగస్వామ్యం కోసం పట్టుదలగా ఉందని తెలిపారు. మాతృ సంస్థ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలని భావిస్తోందన్నారు. మహిళల కోసం, మహిళల ద్వారా ఒక వేదిక, సంఘం నిర్మిస్తున్నామని, ప్రతి మహిళలోని శక్తిని ప్రకాశవంతం చేసి విప్లవంగా తీర్చిదిద్దాలని కోరుతున్నామన్నారు. ఆగస్టు 15న దుబ్బాక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి, పార్టీ కార్యాలయం నుంచి మహిళలు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువకులతో, తెలంగాణ తల్లి విగ్రహం వరకు పాదయాత్రగా ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద "ఇందిరమ్మ తోబుట్టువు" కార్యక్రమంలో భాగంగా ఆడ శిశువు జన్మించిన కుటుంబాలకు ఫిక్స్ డిపాజిట్ బాండ్లను పంపిణీ చేయనున్నామని తెలిపారు. "శక్తి సూపర్ షీ" తో మహిళల ప్రగతి కోసం ఈ కార్యక్రమాన్ని చేపట్టిన కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ, రాహుల్ గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్, యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు బీవీ శ్రీనివాస్, కార్యదర్శులు మన్సూర్ అలీ ఖాన్, నదీమ్ జావేద్,రాహుల్ చౌదరి, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మాణిక్ రావు ఠాక్రే, టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, టీపీసీసీ కార్యవర్గ సభ్యులు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఎల్లారెడ్డిపేట గ్రామ వాసి వైకుంఠంకు డాక్టరేట్





నవతెలంగాణ-తొగుట

గ్రామానికి చెందిన ఘనమైన వైకుంఠంకు డాక్టరేట్ రావడం హర్షించదగ్గ విషయమని సర్పంచ్ సిరి నేని గోవర్ధన్ రెడ్డి, ఎంపీటీసీ వేల్పుల స్వామిలు పేర్కొన్నారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ గ్రామానికి చెందిన ఘనమైన వైకుంఠంకు జంతుశాస్త్ర విభాగంలో డాక్టరేట్ వరించింద న్నారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని హెూపూర్ జిల్లా పిలుకునా పట్టణంలో గల మైనాడ్ విశ్వవిద్యాల యంలో గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసారని తెలిపారు. వైకుంఠం ప్రస్తుతం సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళా శాలలో (అటనామస్/స్వయం ప్రతిపత్తి)లో జంతు శాస్త్ర అధ్యాపకుడిగా పనిచేస్తున్నారు. డ్రామ్బో సైటో పేనియా చికిత్స కోసం కారిక బొప్పాయి ఆకుతో ప్లేట్ లెట్‌ను మెరుగుపరిచే పరిష్కారాలను విశ్లే షించడం, అన్వేషించడంపై అధ్యయనం చేశారు. ఇందుకు కుటుంబ సభ్యులు, సర్పంచ్, ఎంపీటీసీ, మిత్రులు, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

ఆర్థిక చేయూతకు రూ.లక్ష సహాయం

బీసీ సహాయం చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే రసమయి



నవతెలంగాణ-బెజ్జంకి

బీసీల కుల వృత్తిదారులకు ఆర్థికంగా చేయూతనందించాలనే సంకల్పంతోనే బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.లక్ష సహాయమందజేస్తుందని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. అదివారం మానకొండూర్ నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఎంపీపీ నిర్మల, జెడ్పీటీసీ కనగండ్ల కవిత, ఆయా గ్రామాల సర్పంచులతో కలిసి బెజ్జంకి మండలంలోని అయా గ్రామాల బీసీ కుల వృత్తిదారులకు రూ.లక్ష సహాయం చెక్కులను పంపిణీ చేశారు. బీసీ కుల వృత్తిదారులను బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రోత్సాహకమందజేయడం అభినందనీయమని లబ్దిదారులు ఆనందం వ్యక్తం చేశారు. మండల బీఆర్ఎస్ అనుబంధ కమిటీల నాయకులు పాల్గొన్నారు.

మల్లన్న సాగర్ నిర్వాసితుల ఉపాధి సమస్యను పరిష్కరించాలి

నవ తెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ మండలంలో ఏర్పాటు చేసిన పునరావాస కాలనీ నిర్వాసితులు ఎదుర్కొంటున్న ఉపాధి సమస్యను పరిష్కరించి, ఆర్థికంగా ఆదుకోవాలని మల్లన్నసాగర్ నిర్వాసితులకు కోరుతున్నారు. నిర్వాసితులు పడుతున్న కష్టాల నేపథ్యంలో మానవ హక్కుల వేదిక తొమ్మిది మంది సభ్యుల బృందం పునరావాస కాలనీలోని ప్రజలను రెండు విడతలుగా కలిసి వివరాలు సేకరించినట్లు మానవ హక్కుల వేదిక తెలిపింది. ఆదివారం గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని మల్లన్న సాగర్ నిర్వాసితుల కాలనీలో నిజ నిర్ధారణ బృందం పర్యటించింది. మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ తిరుపతయ్య, సభ్యులు జి.మధు, వి. దిలీప్, హనుమాన్ ప్రసాద్, వెంకటనారాయణ, సురేష్, రోహిత్, మల్లేశం, అచ్యుత్, డిబిఎఫ్ రాష్ర కార్యదర్శి దాసరి ఎగొండ స్వామి, డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేణు కుమార్ తదితరులు కాలనీలో పర్యటించారు. నిర్వాసితులైన పద్నాలుగు గ్రామాలకుగానూ పన్నెండు గ్రామాల ప్రజలను కేవలం 600 ఎకరాల ఆటమైదానం లాంటి ప్రదేశంలో కాలనీలు ఏర్పాటు చేసి, ఇండ్లు లేని వారికి కట్టించే గృహ సముదాయాల కంటే దిగువ స్థాయిలో కట్టిన ఇళ్లలో పడేశారన్నారు. వారి కాలనీల పరిస్థితి శరణార్తుల శిబిరాన్ని తలపిస్తుందన్నారు. ఆ పాటి ఇండ్లు కూడా రాని వాళ్లు పునరావాస ఆర్థిక సహాయం, అసైన్డ్ భూముల పరిహారం, గొడ్డు గోదాం పరిహారం రాని వాళ్లు ఇంకా వేల కుటుంబాలు ఉన్నాయన్నారు..



ప్రతీ కుటుంబం తమకు రావాల్సిన ఏదో ఒక హక్కు కోసం ఇంకా ఎదురు చూస్తున్నది. పునరావాసం, ఆర్థిక ప్యాకేజీలు అందించటంలో చోటా రాజకీయ నాయకుల, ఏజెంట్ల ఆగడాలు నిర్వాసితులకు అనేక అదనపు మానసిక, ఆర్థిక సమస్యలకు కారణమౌతున్నాయి. స్థానిక నాయకుల చేతివాటం ఇంకా కొనసాగుతూనే ఉందన్నారు.

స్వతంత్ర జీవనాధారం కోల్పోయాం

స్వంత ఇల్లు, స్వంత గ్రామం అనే సెంటిమెంటు మాత్రమే కాక స్వతంత్ర జీవనాధారం కోల్పోవాల్సి రావటం, పునరావాస ప్రదేశంలో అటువంటి ఏ రకమైన స్వతంత్ర జీవన విధానానికీ అవకాశం లేకపోవటం నిర్వాసితులకు జీవన్మరణ సమస్యగా మారిందన్నారు. వ్యవసాయం చేయటానికి భూమి లేదు, కూలీ పనికి వెళ్లాలన్నా పది నుంచి నలభై యాభై కిలోమీటర్ల దూరం ఆటోల్లో వెళ్ళాలి. ఇలా, వ్యవసాయదారులు, మహిళలు, వ్యవసాయ కూలీలకు చేయటానికి పని లేకుండా అయిందన్నారు. వివిధ వృత్తుల పనుల వాళ్లు ముఖ్యంగా గొల్ల కురుమ, గౌడ, మత్సకారుల, పాల ఉత్పత్తి దారుల కుటుంబాల ఆదాయ మార్గం శూన్యంగా మారిందన్నారు.

జైళ్లలో ఖైదీల్లా బతుకుతున్నాం

కొద్దిగా చదువుకున్న యువకులకు మాత్రం నివాసానికి కొంత దూరంలో వివిధ కంపెనీల్లో కొంత పని దొరికినా పెట్రోల్ ఖర్చులు పోను రోజుకు రెండు మూడు వందల రూపాయలు కూడా గిట్టుబాటు అయ్యే పరిస్థితి లేదన్నారు. ఇలా నూటికి తొంభై అయిదు శాతం ఉత్పాదక వయస్సులోని ప్రజలు ఖాళీగా ఉండకుండా చేద్దామన్నా ఎటువంటి పని లేక జైళ్లలో ఖైదీల్లాగా బతుకుతున్నట్లు వారు చెప్పారు. ఈ నేపథ్యంలో అన్ని వయస్సుల, అన్ని వర్గాల ప్రజలు తీవ్రమైన ఆర్థిక, మానసిక వేదనకు గురవుతున్నారు. చేతిలోని డబ్బులు అయిపోయినట్లు వారు చెప్పారు.

సిద్దిపేట వాసికి గౌరవ డాక్టరేట్ పురస్కారం





నవ తెలంగాణ-గజ్వేల్

సిద్దిపేట వాస్తవ్యులు డా ఆకుల అరవింద్ వ్యవసాయ వ్యాపార అభివృద్ధిలో గత 31 సంవత్సరా లుగా రైతులకు సేవలు అందిస్తున్న దుకుగాను ది థేమ్స్ ఇంటర్నేషల్ యూనివర్సిటీ పారిస్ వారు గౌరవ డాక్టరేట్ పురస్కారాన్ని అందజేసి సత్కరించారు. సిద్దిపేట జిల్లా ప్రభుత్వ కళాశాలలో బీఎస్సీ విద్యను అభ్యసించి తదుపరి వివిధ విత్తన కంపెనీలలో మేనేజర్‌గా పనిచేస్తున్నారు. ప్రస్తుతం గంగా కావేరి సీడ్స్ కంపెనీలో వైస్ ప్రెసిడెంట్‌గా పనిచేస్తూ రైతులకు సేవలు అందిస్తున్నారు. దేశంలోని వివిధ రాష్టాలలో వ్యవసాయ సంబంధిత విత్తన విక్రెతలకు సుపరిచితుడు, మృదుస్వభావం కలవాడు . నిరంతరం రైతులకు మేలు చేయాలనే తపనతో న్యాయశాస్రం సోషలజీ సైకాలజీలలో మాస్టర్ డిగ్రీ పూర్తి చేశారు. వృత్తిపరంగా నేదర్లండ్ జర్మనీ ప్రాన్స్ స్విట్జర్యాండ్ పిన్యాండ్ ఆస్ట్రేలియా ఆసియా ఖండం లో వివిధ దేశాలు సందర్శించి అక్కడ మెలకువలు నేర్చుకున్నారు. ప్రస్తుతం 500 మందికి విత్తన కంపెనీలకు అమ్మకాలలో మెలకువలు నేర్పుతూ, తగిన సూచనలు ఇస్తూ విత్తన వ్యాపార సంస్థల అభివృద్ధికి ఎంతో సహకరిస్తున్నారు. అత్యుత్తమ పురస్కారం అందుకున్న డాక్టర్ ఆకుల అరవింద్ సిద్దిపేట వాసి అయినందుకు ఎంతో గర్వకారణమని చెప్పాలి.

ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత వెంకన్న సూచించారు. ఆదివారం హుస్నాబాద్ పట్టణంలో నివాస పరిసర ప్రాంతాలలో పూల కుండీలలో నిలువ ఉన్న నీటిని తొలగించారు. ఇంటితోపాటు, ఇంటి పరిసరాల్లో పేరుకుపోయిన నీటిని శుభ్రపరచడంతో పాటు, పూల కుండిలతో పాటు, వివిధ పాత్రల్లో నిండిన నీటిని శుభ్రపరచుకోవాలని సూచించారు. ప్రతివారం కేవలం పది నిమిషాల పాటు ఇంటి శుభ్రత కోసం సమయం కేటాయిస్తే మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధులను అరికట్ట వచ్చున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆకుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



నవతెలంగాణ-తొగుట

కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి అన్నారు. ఆదివారం మండలంలోని లింగాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుని ఆధ్వర్యంలో గ్రామ అధ్యక్షుడిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన అధ్యక్షుడిగా బిక్కనూరి కనకయ్య, ఉపాధ్యక్షుడిగా ఆకారం కిషన్, ప్రధాన కార్యదర్శిగా మోతె స్వామి, కార్యదర్శిగా తగరం కుమార్, యూత్ అధ్యక్షుడిగా దామరమైన నాగరాజు, ఉపాధ్యక్షుడిగా ముత్యమైన అనిల్ కుమార్, సోషల్ మీడియా కన్వీనర్‌గా గంగి నరేష్, యస్సి సెల్ అధ్యక్షుడిగా జీడిపల్లి భిక్షపతి, ఉపాధ్యక్షుడిగా ఆకారం భాను, కిసాన్ సెల్ అధ్యక్షులుగా కొంగరి మహేష్, ఫిషర్‌మెన్ అధ్యక్షుడిగా ప్రసాద్, బూత్ కమిటీ అధ్యక్షులుగా గాంధారి సురేందర్ రెడ్డి, అక్కరాజు బాల స్వామిలుగా గ్రామ కమిటిని ఏక గ్రీవంగా ఎన్నికయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గాంధారి నరేందర్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగాల కృష్ణ, జీడిపల్లి స్వామి కొత్తపల్లి వైకుంఠం, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మనకోసం-కేఆర్ఆర్ ఆధ్వర్యంలో రక్తదానం



నవ తెలంగాణ- దుబ్బాక

మనకోసం-కేసీ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కోమటిరెడ్డి రజనీకాంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఆదివారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని కోమటిరెడ్డి రజనీకాంత్ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ప్రభుత్వ ఏరియా వంద పడకల ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ హేమరాజ్ సింగ్, సిబ్బంది సహకారంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో సుమారు 200 మంది రక్తదానం చేశారు. రక్తదానంతో మరొకరి ప్రాణాలను కాపాడవచ్చని, ఈ శిబిరానికి వచ్చి రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి, సిఐ మున్నూరు కృష్ణ, ఎస్సై గంగరాజు, ఆసుపత్రి సూపరిండెంట్, సిబ్బందికి 'మన కోసం-కేఆర్ఆర్ ఫౌండేషన్' తరపున కోమటిరెడ్డి రజనీకాంత్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వ్యాపారస్తులు చింతరాజు, కూర వేణు, రగోత్తంపల్లి సర్పంచ్ రెడ్డి దేవిరెడ్డి, మనకోసం-కేఆర్ఆర్ సభ్యులు కర్ణాకర్ రెడ్డి, శేఖర్, కొండల్ రెడ్డి, అనిల్, మోహన్ రెడ్డి, పలువురు పాల్గొన్నారు.

పప్పు దాన్యాలతో మువ్వన్నెల జెండా చిత్రీకరణ



నవ తెలంగాణ -గజ్వేల్

స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో ప్రధాని ఇచ్చిన పిలుపు మేరకు 3 రంగుల జెండా ఎగరాలని, గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, రాష్ట్రస్థాయి కళారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు వినూత్నంగా 3 రకాల పప్పు ధాన్యాలను ఉపయోగించి రెపరేపలాడే మూడు రంగుల జెండాను అద్భుతంగా చిత్రీకరించారు. ఆదివారం రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి తన దేశభక్తిని చాటుకున్నాడు. ఈ సందర్భంగా రామకోటి రామరాజు మాట్లాడుతూ దైవ భక్తి ముఖ్యమే అంతకన్నా ముందు దేశభక్తి కూడా ప్రతి వ్యక్తి కలిగినప్పుడే మన దేశం గొప్పతనం తెలుస్తుందన్నారు. కాషాయంకు ఎర్రపప్పు, తెలుపు రంగుకు బియ్యం, ముదురు ఆకుపచ్చకు పేసర్లను ఉపయోగించానన్నారు.

ఘనంగా పోచమ్మ బోనాల పండుగ



నవతెలంగాణ-దౌల్తాబాద్

మండలం అప్పాయిపల్లి గ్రామంలో ఆదివారం గ్రామ పెద్దలు, గ్రామస్తులు పోచమ్మ బోనాల సంబరాలలో శివసత్తులతో ఆటపాటలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి దయతో గ్రామ ప్రజలు పాడి పంటలతో, సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలక వర్గం, గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు రిజర్వేషన్లు కాంగ్రెస్‌తోనే సాధ్యం

దుబ్బాకపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం

నవతెలంగాణ-దుబ్బాక

మహిళలకు విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో రిజర్వేషన్లు, పురుషులతో సమానంగా హక్కుల్ని కల్పించడం కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని టీపీసీసీ ప్రచార కమిటీ సభ్యురాలు, అధికార ప్రతినిధి కత్తి కార్తీక గౌడ్ అన్నారు. ఈ నెల15న 'ఇండియన్ యూత్ కాంగ్రెస్' ఆధ్వర్యంలో "శక్తి సూపర్ షీ" అన్న కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆదివారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని కత్తి కార్తీక గౌడ్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రలో రాహుల్‌తో కలిసి 150 రోజులపాటు రూ.4 వేల కిలోమీటర్లు పాదయాత్ర చేయడం రావడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. మహిళలకు మంచి రోజులు కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. ఈ నెల 15న 77వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని దుబ్బాకలోని తన క్యాంపు కార్యాలయం నుంచి తెలంగాణ తల్లి విగ్రహ కూడలి వరకు భారీ సంఖ్యలో మహిళలతో ర్యాలీ తీయడం జరుగుతుందన్నారు. దీనికి నియోజకవర్గంలోని మహిళలు పెద్ద ఎత్తున



హాజరై విజయవంతం చేయాలన్నారు. బీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వాలు మహిళలపై వివక్షత చూపుతున్నాయని, మణిపూర్‌లో మహిళలపై ఆకృత్యాల్ని కట్టడి చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. దళిత బంధు, బీసీ సాయం వంటివి రాష్ట్రవ్యాప్తంగా ఎంతమందికి ఇచ్చారో శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. బీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వాలపై ప్రజలకు విశ్వాసం పోయిందని, కాంగ్రెస్ వైపే మొగ్గు చూపుతున్నారని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో దుబ్బాకపై కాంగ్రెస్ జెండా ఎగరవేయడం తన లక్ష్యమన్నారు. కాంగ్రెస్ నాయకులు కొత్త దేవి రెడ్డి, కర్నాల శ్రీనివాసరావు, పలువురు పాల్గొన్నారు.

పట్టణ పురవీధుల్లో తిరంగా ర్యాలీ

నవ తెలంగాణ-గజ్వేల్

మేరా మిట్టీ-మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా గజ్వేల్ పట్టణంలో తూప్రాన్ రోడ్డు నుంచి ప్రజ్ఞాపూర్ వరకు సాగిన తిరంగా ర్యాలీలో పలువురు బీజేపీ, బీజేవైఎం నాయకులు జాతీయ జెండాలతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు మనోహర్ యాదవ్ మాట్లాడుతూ ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలో విశ్వ గురువుగా నిలుస్తుందన్నారు. దేశ ఐక్యత కొరకు సాహసోపేతమైన 370 ఆర్టికల్ రద్దుచేసి, ఈశాన్య రాష్ట్రాలను అభివృద్ధి పథంలో ముందుకు నడిపారన్నారు. ఈ పది సంవత్సరాల్లో దేశ రక్షణ రంగం చాలా పటిష్టంగా తయారైందన్నారు. సర్జికల్ స్ట్రైక్ చేసి శత్రు దేశాలకు హెచ్చరిక పంపారు. నరేంద్ర మోడీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పేర్ల శ్రీనివాస్, బీజేపీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి కుడికియాల రాములు, బీజేపీ గజ్వేల్ అసెంబ్లీ కన్వీనర్ వరంగతం సాయిబాబా, బీజేపీ గజ్వేల్ పట్టణ అధ్యక్షులు ఉప్పల మధుసూదన్, బీజేవైఎం సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు మనోహర్ యాదవ్, జగదేవపూర్ మండల బీజేపీ అధ్యక్షుడు కోదండం శ్రీనివాస్ రెడ్డి, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ మన్నే శేఖర్, బీజేపీ పట్టణ ప్రధాన



కార్యదర్శి పెద్యాల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మైస విజయ్, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు ఆర్కే యాదవ్, ప్రధాన కార్యదర్శి కాశమైన నవీన్ ఢిల్లీ, దళిత మోర్చా పట్టణ ప్రధాన కార్యదర్శి గడ్డమీద ప్రశాంత్ బీజేవైఎం నాయకులు శరత్, అశోక్ యాదవ్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలి

సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసరి కళావతి

నవతెలంగాణ-చేర్యాల

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై పోరాడేందుకు కార్మికులు సిద్ధం కావాలని సీఐటీయూ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షురాలు దాసరి కళావతి కోరారు. చేర్యాల మండల కేంద్రంలో ఆదివారం భోజన కార్మికుల మండల సమావేశం ఈ.వజ్రమ్మ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో కళావతి మాట్లాడుతూ పెండింగ్ బిల్లులు లేకుండా చెల్లిస్తామని విద్యాశాఖ మంత్రి చెప్పారని, సీఎం ఇచ్చిన రూ.2 వేలు హామీ, గతంలో ఇచ్చిన రూ.1000 మొత్తం రూ.3 వేలు కార్మికులకు ఏడో నెల నుంచి ఇస్తామని చెప్పడం జరిగిందన్నారు. వాటిని వెంటనే కార్మికులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. రెండు జతల కాటన్ దుస్తులు కార్మికులకు ఇవ్వాలని కోరారు. కార్మికులకు పాలిస్టరు చీరలు ఇవ్వడం సరికాదని, ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి కాటన్ చీరలతో పాటు వంట పాత్రలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో తెచ్చిన వంట పాత్రలు పాడవడంతో అన్నం సరిగా



ఉడకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వండేందుకు షెడ్లు సరిగా లేక కురుస్తున్న వర్షాలకు అన్నం వండడానికి కార్మికులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. దీనివల్ల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. సమావేశంలో మల్లమ్మ, వజ్రమ్మ, లక్ష్మీ, లత, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

పిల్లుట్లలో ఘనంగా శ్రీ పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలు

ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే, మహిళా కమిషన్ చైర్ పర్సన్

నవ తెలంగాణ-నర్సాపూర్

శివ్వంపేట మండలంలోని పిల్లుట్ల గ్రామంలో శ్రీపోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలు పిల్లుట్ల సర్పంచ్ పెద్దపులి రవి ఆధ్వర్యంలో గ్రామపెద్దల సహకారంతో ఆదివారం ఘనంగా నిర్వహించారు .బోనాల ఉత్సవాలకు నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాకిటి సునీతా లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్పంచ్ రవి ముఖ్య అతిథులను శాలువాలతో ఘనంగా సన్మానించి, అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి చల్లని దీవెనలతో చెరువులు, కుంటలు నిండి పంటలు పుష్కలంగా పండి ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ చంద్రాగౌడ్,జడ్పీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్,మాజీ సర్పంచ్ సులోచన నర్సింహారెడ్డి,జిల్లా యువత నాయకులు నాయిని మురళీధర్ రెడ్డి,ఉపసర్పంచ్ నర్సమ్మదుర్గయ్య, ఆలయ కమిటీ చైర్మన్ రాఘవరెడ్డి,మాజీ ఉపసర్పంచ్ దామోదర్ రెడ్డి, చింత స్వామి,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్,కోశాధికారి బండారి గంగాధర్, గ్రామస్తులు పాల్గొన్నార

ప్రత్యేక పూజలు చేసిన పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

పిల్లుట్ల గ్రామంలో జరిగిన పోచమ్మ బోనాల ఉత్సవాలలో పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు తిరుపతి రాథోడ్, రాఘవరెడ్డి, బుర్ర రామగౌడ్, బెస్త కిష్టయ్య, గుర్రాల బాలేష్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ జెండాల పంపిణీ

నవతెలంగాణ-నంగునూరు : మండల కేంద్రమైన నంగునూరు గ్రామంలో పోస్ట్ ఆఫీస్ ఆధ్వర్యంలో ఇంటింటికి జాతీయ జెండాలను పంపిణీ చేశారు. నంగునూరు పోస్ట్ మాస్టర్ అమిత్ కుమార్ మాట్లాడుతూ జాతీయ జెండాను ప్రతి ఇంటి పై ఎగుర వేయ వచ్చాన్నారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలో, బస్టాండ్, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజలు ఉండే ప్రాంతాలు, ప్రధాన కూడళ్లలో జెండాలను అందించారు.జాతీయ జెండాను రూ.25 ల చొప్పున అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పోస్ట్ ఆఫీస్ సిబ్బంది అర్సం నవీన్, దాసర రమేష్, రాజపేట గోపాల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సులో మరిచిన బ్యాగును భద్రంగా అప్పగించిన ట్రాఫిక్ పోలీస్

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్ : దుబ్బాక మండలం రామక్కపేట గ్రామానికి చెందిన రామగిరి గోపాల్ వృత్తి రీత్యా సికింద్రాబాద్ అల్వాల్‌లో నివాసం ఉంటున్నాడు. ఆదివారం ఉదయం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపోకు చెందిన బస్సులో అల్వాల్‌లో ఎక్కి ప్రజ్ఞాపూర్ టికెట్ తీసుకుని ప్రజ్ఞాపూర్ రాగానే బస్సు దిగినాడు. తన వెంబడి ఉన్న బ్యాగును బస్సులోనే మర్చిపోయాడు. ప్రజ్ఞాపూర్ చౌరస్తాలో ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న రఘు హెడ్ కానిస్టేబుల్ వద్దకు వెళ్లి బ్యాగు బస్సులో మర్చిపోయిన విషయాన్ని తెలిపారు. అతను వెంటనే స్పందించి గజ్వేల్ ప్రజ్ఞాపూర్ కంట్రోలర్‌తో మాట్లాడి బస్సు కండక్టర్ నెంబర్ తీసుకుని అతనితో మాట్లాడి బస్సులో బ్యాగు మరిచిపోయిన విషయం చెప్పారు. బస్సు సిద్దిపేట వెళ్లి అక్కడ నుండి తిరిగి ప్రజ్ఞాపూర్ రాగానే కండక్టర్ వద్ద నుండి బ్యాగ్ తీసుకుని గోపాల్‌కు అందజేశారు. పోయిందనుకున్న బ్యాగును ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ రఘు వెంటనే స్పందించి ఫోన్లో మాట్లాడి... బ్యాగును అందులో ఉన్న విలువైన వస్తువులను అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

గణిత శాస్త్రంలో ఎర్రన్నగారి లక్ష్మీ నరసింహారెడ్డికి డాక్టరేట్

నవ తెలంగాణ - సిద్దిపేట : సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గణిత శాస్త్ర విభాగానికి చెందిన కాంట్రాక్ట్ అధ్యాపకులు ఎర్రన్న గారి లక్ష్మీ నరసింహారెడ్డికి ఉత్తరప్రదేశ్ రాష్ట్రం హాపూరు జిల్లాకు చెందిన పిలుకువ పట్టణంలో గల మోనాడ్ యూనివర్సిటీ నుంచి ఏకఘత సమఘతీయ రెండో తరగతి సామాన్య అవకరణ సమీకరణం, పరిబద్ధమైన విలువలపై ఖచ్చితమైన సాధనలు అనే అంశంపై ప్రొఫెసర్ రాజీవ్ కుమార్ పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు డాక్టరేట్ అంద జేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సిహెచ్ ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందనలు తెలిపారు. పట్టణానికి చెందిన డా ఆకుల అరవింద్‌కు ది థేమ్స్ ఇంటర్నేషల్ యూనివర్సిటీ పారిస్ వ్యవసాయ వ్యాపార అభివృద్ధిలో గత 31 సంవత్సరాలుగా రైతులకు సేవలు అందిస్తున్నం దుకు డాక్టరేట్ పురస్కారంతో సత్కరించారు. ప్రస్తుతం గంగా కావేరి సీడ్స్ కంపెనీలో వైస్ ప్రెసిడెంట్‌గా పని చేస్తూ, రైతులకు సేవలు అందిస్తున్నారు. నిరంతరం రైతులకు మేలు చేయాలనే తపనతో న్యాయశాస్రం, సోషలజీ, సైకాలజీలలో మాస్టర్ డిగ్రీ పూర్తిచేవి, వ్యవసాయ రంగంలో ఏమౌలో చదువుతున్నాడు.

మంత్రిని కలిసిన మ్యాకల కనకయ్య ముదిరాజ్

నవతెలంగాణ-మర్కుక్ : మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ బీసీ సెల్ మర్కుక్ మండలాధ్యక్షులు మేకల కనకయ్య ముదిరాజ్ జిల్లా ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం తెలిసిందే. ఆదివారం హైదరాబాద్ లో మంత్రి హరీశ్‌రావును, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిని వేరువేరుగా మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు ధర్మయ్య,రాష్ట్ర ఉపాధ్యక్షులు, నాచారం దేవస్థానం మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి,ముదిరాజ్ సంఘం సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి పడిగ రాజు, భూచక్రం, నాయకులు తదితరులున్నారు.

ఆదర్శప్రాయుడు డాక్టర్ బిఆర్ అంబెడ్కర్..

నవతెలంగాణ - మెదక్ : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరికీ ఆదర్శప్రాయులని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం మెదక్ లోని సంజీవయ్య కాలనీలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అంటరానితనం, కుల నిర్మూలనకు అంబేడ్కర్ఎం తో కృషి చేశారన్నారు ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున గౌడ్, పట్టణ అధ్యక్షుడు గంగాధర్, కౌన్సిలర్లు వసంత్ రాజ్, రాజలింగం, కో ఆప్షన్ మెంబర్ ఉమర్, మాజీ కౌన్సిలర్ యశోద రాజు, దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి శంకర్, దళిత నాయకులు సంజీవ్, శంకర్, భాస్కర్, ప్రసాద్, లింగం, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం



నవ తెలంగాణ-దౌల్తాబాద్ : బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం దౌల్తాబాద్ మండల పరిధిలోని ముబారస్ పూర్ గ్రామంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు సంబారపు నాగరాజు ఆధ్వర్యంలో విద్యార్థి, యువత కమిటీలను వేశారు. అధ్యక్షులుగా దారస్వామి, ఉపాధ్యక్షులుగా ఎండి అప్సర్, బీఆర్ఎస్వీ అధ్యక్షులుగా తుప్పతి నరేష్, ఉపాధ్యక్షులు మద్దెని రాజు, సోషల్ మీడియా కోటి రాజు, కోరె పర్షరాములులను ఎన్నుకోవడం జరిగింది. స్వరాష్ట్ర ఏర్పడ్డ తర్వాత సంక్షేమ పథకాలు ఆసర పింఛన్లు, ముఖ్యమంత్రి సహాయ నిధి, రుణమాఫీ లాంటి కార్యక్రమాలను సీఎం కేసీఆర్ అందించి యువతను చైతన్య పరిచే క్రమంలో కేసీఆర్ పెద్దన్న పాత్ర పోషిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఈదుగాని యాదగిరి గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు చిలుక వైకుంఠం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ న్యాలపల్లి లక్ష్మన్, బీఆర్ఎస్ నాయకులు పర్షరాములు, అబ్బగౌని స్వామి, తూప్పతి శ్రీనివాస్, మద్దేని కర్ణకర్, ఈదుగాని రామచంద్రం, నత్తి సిద్దులు, కొంగరి స్వామి, కోరే రాజు, తుప్పతి మహేందర్, జనగామ గణేష్, బోటుక రాములు, శాదుల్లా దౌల్తాబాద్ బిఆర్ఎస్వీ మండల నాయకులు గొల్ల నవీన్, రమేష్ తదితరులు గ్రామ యువత పాల్గొన్నారు.

నియోజకవర్గ యువతకు మెదక్ ఎంపీ మార్గదర్శి



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

దుబ్బాక నియోజకవర్గ యువతకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారీ సమస్యల పరిష్కారానికి మెదక్ ఎంపీ కృషి చేస్తూ మార్గదర్శకుడిగా వ్యవహరిస్తున్నారని నియోజకవర్గ యువజన నాయకులు దమ్మాగోని ప్రశాంత్ గౌడ్ అన్నారు. ఆదివారం అక్బర్‌పేట భూంపల్లి మండలంలోని పోతారెడ్డిపేట గ్రామంలో విలేఖర్లతో మాట్లాడారు. ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి దుబ్బాక నియోజకవర్గం లోని యువతకు, ప్రజా ప్రతినిధులకు అందుబాటులో ఉండి పార్టీ కార్యకలాపాల్లో మార్గనిర్దేశం చేస్తున్నారన్నారు. యువతకు తాను అండగా ఉంటానన్న స్ఫూర్తి నింపుతూ పని చేస్తున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో మెదక్ ఎంపీని దుబ్బాక ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో యువత గెలిపించడం ఖాయమన్నారు.

కరాటేలో ప్రతిభ చాటిన గజ్వేల్ విద్యార్థులు



నవ తెలంగాణ -గజ్వేల్

నేషనల్ కరాటే ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేది నుంచి 12వ తేది వరకు జరిగిన కరాటే 2023 పోటీల్లో బుడోకాన్ ఇంటర్నేషనల్ అసోసియే షన్‌కు చెందిన గజ్వేల్ విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. వీరిలో స్కూల్ కి చెందిన శ్రీజ గోల్డ్, స్వాతి, మనోహర్, సిద్ధార్థ రెడ్డి . దేవాన్ష్, వీరు కుమితే విభాగంలో పథకాలు సాధించారు. వీరిని సిద్దిపేట డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ సెక్రటరీ, తెలంగాణ టీం కోచ్ ఎస్ నరేష్ అభినందించారు. వీరికి కోచ్‌గా నరేష్ వ్యవహరిస్తున్నారు.

వాగునుతి హనుమాన్ దేవాలయానికి విరాళం



నవతెలంగాణ-ములుగు

మండల పరిధిలోని వాగునీతి గ్రామంలోని హనుమాన్ దేవాలయానికి రూ.31 వేలను ఏ జెడ్ ఫౌండేషన్ అధ్యక్షులు రాష్ట్ర యూత్ వింగ్ అధ్యక్షులు జుబేర్ పాషా అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకటేష్ యాదవ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

మృతుని కుటుంబానికి స్నేహితుల చేయూత



నవతెలంగాణ-బెజ్జంకి

ఆనారోగ్య కారణంతో మృతి చెందిన వ్యక్తి కుటుం బానికి సహచర స్నేహితులు నగదు అందజేసి చేయూతగా నిలిచారు. మండల పరిధిలోని వీరాపూర్ గ్రామానికి చెందిన యాళ్ల ఎల్లారెడ్డి ఇటీవల ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న 1990-91 పదవ తరగతి సహచర స్నేహితులు అదివారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. తమ వంతు చేయూతగా రూ.10 వేల నగదును కుటుం బ సభ్యులకు అందజేసి మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలర్పించా రు. రేగులపల్లి గ్రామ సర్పంచ్ జెల్లా ఐలయ్య, ఎంపీటీసీ రాజ మహేందర్ రెడ్డి, రెడ్డి జేఏసీ నాయకులు తిరుపతి రెడ్డి, చెన్నారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

16న జిల్లా అథ్లెటిక్స్ ఎంపికలు

నవ తెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట జిల్లా అథ్లెటిక్స్ సంఘం ఆధ్వర్యంలో ఆగస్టు 16న స్థానిక స్టేడియం మైదానంలో ఉదయం 7 గంటలకు 800 మీ, 2000మీ, 3000మీ, 5000మీ పరుగు పందెం పోటీలు, అండర్- 14, 16, 18, 20 బాల, బాలికలకు, స్త్రీ పురుషులకు వేరువేరుగా జిల్లా ఎంపికలు ఉంటాయని జిల్లా అథ్లెటిక్స్ సంఘం అధ్యక్షులు గ్యాదరి పరమేశ్వర్, ప్రధాన కార్యదర్శి కర్రోల్ల వెంకటస్వామి గౌడ్ తెలిపారు. ఆదివారం వారు మాట్లాడుతూ ఇందులో ప్రతిభ చూపించిన వారు ఆగస్టు 20న గోల్కొండలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని, ఆసక్తి కలవారు పుట్టిన ధ్రువ పత్రం, ఎస్ ఎస్‌సి మెమో తీసుకొని రావాలని సూచించారు. పూర్తి వివరాలకు 9704661898, 7893506023, 9704061543 నెంబర్లు సంప్రదించాలన్నారు.